


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 19-10-2022 సంపుటి : 04 సంచిక : 53 పేజీలు : 4 వెల : రూ 3-00


# భూ హక్కు, భూ రక్ష పథకంపై సీఎం సమీక్ష



అమరావతి వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకంపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైయస్జగన్ మోహన్ రెడ్డి మంగళవారం సమీక్ష జరిపారు. సీఎం మాట్లాడుతూ రీసర్వేలో నాణ్యత అనేది చాలా ముఖ్యం. ఒక గ్రామంలో రీసర్వే చేసిన తర్వాత అన్నిరకాలుగా ఈ ప్రక్రియను ముగించాలి. ఆ గ్రామంలో మనదైన ముద్ర కనిపించాలి. భూ వివాదాలు, భూ తగాదాలు లేని గ్రామాలు సాక్షాత్కారం కావాలి. రీసర్వే పేరుతో మహాయజ్ఞం చేస్తున్నాం.. వాటి ఫలాలు ప్రజలకు అందాలని అన్నారు. క్వాలిటీ అనేది కచ్చితంగా ఉండాలి. ఎక్కడా కూడా సర్వే అసంపూర్తిగా మిగిలిపోయిందన్న మాట రాకూడదు. మొబైల్ ట్రిబ్యునళ్లు, సరిహద్దులు, సబ్డివిజన్లు.. ఇవన్నీకూడా చాలా క్రమ పద్ధతిలో ముందుకు సాగాలి. రీ సర్వే చేస్తున్నప్పుడు ఉత్పన్నమైన సమస్యలను అత్యంత ప్రణాళికా బద్ధంగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలి. ప్రజలను పూర్తిస్థాయిలో సంతృప్తి పరిచేలా, వారి భూ సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారాలు చూపేలా రీసర్వే ఉండాలి. అప్పుడే ఈ పెద్ద కార్యక్రమానికి సార్థకత లభిస్తుంది. ఈ సర్వే ద్వారా రెవెన్యూ వ్యవస్థ పూర్తిస్థాయిలో ప్రక్షాళన అవుతుంది. రికార్డులు, డేటా అంతా కూడా స్వచ్ఛీకరణ జరుగుతుంది. ఈ అంశాలను అధికారులు దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలని అన్నారు. రీ సర్వే ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే కారణంతో చాలామంది ఈ కార్యక్రమంపై దుష్ప్రచారం చేస్తున్నారు. అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. తద్వారా ఈ గొప్ప ప్రయత్నాన్ని నీరుగార్చి, ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తారు. 100 ఏళ్ల తర్వాత సర్వే చేస్తున్నాం, దీనికోసం కొన్నివేలమందిని రిక్రూట్ చేసుకున్నాం, అత్యాధునిక పరికరాలను కోట్లాది రూపాయలు ఖర్చుచేసి కొనుగోలు చేశాం. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎవ్వరూ కూడా వేలెత్తి చూపని విధంగా సర్వే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి. దోషాలతో, తప్పులతో ఒక్క హక్కు పత్రం కూడా రైతులకు వెళ్లకూడదని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో విద్యుత్, అటవీ, పర్యావరణ, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ముఖ్యమంత్రి ముఖ్యసలహాదారు అజేయ కల్లాం, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి సాయి ప్రసాద్, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, రెవెన్యూశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, రెవెన్యూశాఖ (సర్వే సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్) కమిషనర్ సిద్ధార్థ జైన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, సీసీఎల్ఏ కార్యదర్శి ఏ ఎండీ ఇంతియాజ్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ఐజీ వి రామకృష్ణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నిందితుల విడుదలపై నవంబర్ 29న

# 'సుప్రీం' విచారణ



బిల్కిస్ బానో గ్యాంగ్‌రేప్ కేసు నిందితుల విడుదలపై సుప్రీంకోర్టు నవంబర్ 29న విచారించనున్నది. ఈ మేరకు కేసును లిస్ట్ చేసింది. గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరుపనున్నది. 2002 గోద్రా అల్లర్ల సమయంలో జరిగిన బిల్కిస్ బానో గ్యాంగ్ రేప్ కేసుకు సంబంధించిన 11 మంది నిందితులను గుజరాత్ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన విషయం తెలిసిందే.కేసు విచారణ సందర్భంగా గుజరాత్ ప్రభుత్వం దాఖలు చేసిన సమాధానాన్ని అన్నిపక్షాలకు అందుబాటులో ఉంచాలని జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ సీటీ రవికుమార్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సమాధానం ఇచ్చేందుకు సమయం కావాలని కోరగా ఈ మేరకు ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కేసులో ప్రమేయం ఉన్న న్యాయవాదులందరికీ కౌంటర్ అఫిడవిట్ల కాపీలను అందజేయాలని కోర్టు గుజరాత్ ప్రభుత్వం, నిందితుల తరఫు న్యాయవాదికి సూచించింది.ఇదిలా ఉండగా.. గుజరాత్ ప్రభుత్వం దోషుల విడుదలపై సోమవారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. హోంమంత్రిత్వ శాఖ ఆమోదం అనంతరమే దోషులను విడుదల చేసినట్లు గుజరాత్ సర్కారు తెలిపింది. బిల్కిస్ బానో కేసులో 11 మంది నిందితులపై నిర్ణయం తీసుకునే ముందు 1992 నాటి రిమిషన్ పాలసీ కింద అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్నట్లు అఫిడవిట్‌లో గుజరాత్ ప్రభుత్వం పేర్కొంది. దోషులు సత్ప్రవర్తనతోపాటు 14 సంవత్సరాలకుపైగా జైలు శిక్ష అనుభవించినందునే శిక్షను తగ్గించి విడుదల చేసినట్లు పేర్కొంది.

# ఆంధ్రప్రదేశ్‌కి అమరావతే ఏకైక రాజధాని: రాహుల్ గాంధీ





ఆలూరు రూరల్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో యాత్ర' కర్నూలు జిల్లా హాలహర్వి నుంచి ప్రారంభమైంది.మధ్యాహ్నం సమయానికి ఆయన ఆలూరు సరిహద్దుకు చేరుకున్నారు. మధ్యాహ్నం యాత్ర తిరిగి ప్రారంభమై ఆలూరు హులేబీడు, మనేకుర్తి మీదుగా ఆదోని మండలం శాగి గ్రామం వరకు కొనసాగనుంది. రాత్రి రాహుల్ అక్కడే బస చేస్తారని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. ఉదయం నుంచి జరుగుతున్న యాత్రలో ఏపీసీసీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ జేడీ శీలం, పార్టీ సీనియర్ నేత కొప్పుల రాజు తదితరులు పాల్గొన్నారు. రాహుల్ యాత్ర జయప్రదం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు జన సమీకరణ చేపట్టారు.రాహుల్‌ను కలిసిన అమరావతి రైతులు..జోడో యాత్రలో ఉన్న రాహుల్ గాంధీని అమరావతి ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు, పోలవరం నిర్వాసిత రైతులు కలిశారు. స్థానిక రైతులతో కలిసి నినాదాలు చేస్తూ రాహుల్ బస చేసిన శిబిరానికి చేరుకున్నారు. ఏకైక రాజధానిగా అమరావతి కొనసాగేలా చూడాలని రాహుల్‌కు వినతిపత్రం సమర్పించారు. వారి వినతిపై రాహుల్ స్పందిస్తూ.. "ఆంధ్రప్రదేశ్‌కి అమరావతే ఏకైక రాజధాని కావాలి. అమరావతి రైతుల పోరాటానికి నేను సంఘీభావం తెలుపుతున్నా. రైతుల పోరాటానికి న్యాయ సహాయం అందిస్తాం" అని రాహుల్ తెలిపారు.

# ఢిల్లీలో ఇంటర్‌పోల్ వార్షిక సమావేశాలు ప్రారంభం

ఇంటర్‌పోల్ 90వ వార్షిక సమావేశాలు న్యూఢిల్లీలో మంగళవారం ప్రారంభమయ్యాయి. ప్రగతి మైదాన్‌లో జరుగుతున్న ఈ సమావేశాలను ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు.ఆయనతోపాటు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా కూడా ఉన్నారు. ఈ వార్షిక సమావేశాల్లో 195 దేశాల నుంచి ఇంటర్‌పోల్ సభ్యులు పాల్గొన్నారు. వీరిలో మంత్రులు, పోలీస్ చీఫ్‌లు, ఆయా దేశాల



సెంట్రల్ బ్యూరో సభ్యులు, సీనియర్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు. పాకిస్థాన్ కూడా ఇద్దరు సభ్యులను ఈ సమావేశాలకు పంపింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నా ఈ సమావేశానికి పాక్ ప్రతినిధులు హాజరుకావడం గమనార్హం. 1997లో కూడా ఒకసారి భారత్‌లో ఇంటర్‌పోల్ సమావేశం జరిగింది. సైబర్ నేరాలు, ఆన్‌లైన్‌లో పిల్లలపై అఘాయిత్యాల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని ఇంటర్‌పోల్ చీఫ్ జుర్గెన్ స్టాక్ పేర్కొన్నారు. ఇటువంటి నేరాలు చాలా వరకు ఫిర్యాదుల వరకు వెళ్లడంలేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 2025 నాటికి సైబర్ నేరాల విలువ 10.5 ట్రిలియన్ డాలర్లకు చేరుకొంటుందని చెప్పారు. న్యూఢిల్లీలో ఇంటర్‌పోల్ 90వ వార్షిక సమావేశానికి ముందు జురెన్ స్టాక్ విలేకర్లతో మాట్లాడుతూ ఈ విషయాలను వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా వ్యవస్థీకృత నేరగాళ్ల ముఠాలు వేల కోట్లు సంపాదిస్తున్నాయని స్టాక్ వెల్లడించారు. వీటిల్లో కేవలం 1శాతం మాత్రమే పట్టుకోవడంగానీ, స్వాధీనం చేసుకోవడంగానీ జరుగుతోందని చెప్పారు. ఇంటర్‌పోల్ గ్లోబల్ స్టాప్ పేమెంట్ వ్యవస్థను, యాంటీ మనీ లాండరింగ్ ర్యాపిడ్ రెస్పాన్స్ ప్రొటోకాల్ అభివృద్ధి చేసిందన్నారు. గత 10 నెలల్లోనే నేరగాళ్ల నుంచి 60 మిలియన్ డాలర్లు రికవరీ చేసినట్లు పేర్కొన్నారు.

# జనసేనకు హైకోర్టు షాక్..

## ఎఫ్ఐఆర్ రద్దుకు నిరాకరణ

అమరావతి: విశాఖ జనసేన కార్యకర్తలకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. విశాఖపట్నంలో జనసేన కార్యకర్తలపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేసేందుకు హైకోర్టు నిరాకరించింది.విశాఖ జనసేన కార్యకర్తలపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పిటిషన్‌కు విచారణ అర్హత ఉందో లేదో తేలుస్తామని వెల్లడించింది.అసలు నిందితుడు కాని మూడో వ్యక్తి ఎఫ్ఐఆర్‌ను ఎలా సవాలు చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.



# జనసేనాని పవన్ కల్యాణ్ ఉగ్రరూపం



అమరావతి అక్టోబర్ 18 జనసేనాని పవన్ కల్యాణ్ ఉగ్రరూపం దాల్చారు. వైసీపీ నేతలపై నిప్పులు చెరిగారు. ఒరేయ్ దద్దమ్మల్లారా సన్నాసుల్లారా చవటల్లారా వెధవల్లారా వైసీపీ గూండాగాళ్లారా జనసేనాని పవన్ కల్యాణ్ ఉగ్రరూపం అంటూ ఉద్రేకంతో ఊగిపోయారు. ఇంకోసారి ప్యాకేజీ అని కూస్తే చెప్పు తెగుతుంది అంటూ తన కాలి చెప్పు తీసి చూపించారు.వైసీపీ దగ్గర గూండాలున్నారా.. క్రిమినల్స్ ఉన్నారా.. రౌడీలు ఉన్నారా.. ఒక్కడినే వస్తా.. గొంతు పిసికి కింద పాతేస్తానంటూ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తనకు భాష రాదనుకుంటున్నారా అని మండిపడ్డారు.ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం విశాఖపట్నంలో జనవాణి కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం పోలీసులను పెట్టి అడ్డుకోవడం తనను ర్యాలీ చేయనీయకుండా తనను ఎవరూ కలవనీయకుండా చేయడం తన అభిమానులు జనసేన శ్రేణులపై లాఠీచార్జ్ చేయడం వందమందికి పై జనసేన నేతలను విశాఖ నోవాటెల్లో అర్ధరాత్రి పోలీసులు ప్రవేశించి అరెస్టులు చేయడం విశాఖ వదిలివెళ్లాలని తనకు నోటీసులు జారీ చేయడం తదితరాలపై పవన్ కల్యాణ్ నిప్పులు చెరిగారు. జగన్ ప్రభుత్వాన్ని ఓ రేంజులో ఏకిపడేశారు.ఈ మేరకు గుంటూరు జిల్లా మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్ మంగళవారం

## ఒరేయ్ దద్దమ్మల్లారా సన్నాసుల్లారా చవటల్లారా వెధవల్లారా వైసీపీ నేతలపై నిప్పులు

పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీకున్న మూడు బ్యాంకు ఖాతాల్లో ఎంత నగదు ఉంది.. అభిమానులు పార్టీ శ్రేణులు ఎంత విరాళాలు ఇచ్చింది ఆయన వివరించారు. ఈ క్రమంలో ఉద్వేగాన్ని ఆపుకోలేకపోయిన పవన్ వైసీపీ గూండాగాళ్లారా అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తనను ప్యాకేజీ స్టార్ అని పలువురు మంత్రులు వైసీపీ చోటామోటా నేతలు మొదటి నుంచి ఆరోపిస్తుండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడకల్లారా ఇంకోసారి ప్యాకేజీ అంటే చెప్పు తీసుకుని కొడతానంటూ వార్నింగ్ ఇచ్చారు.దేవుడి దయతో తాను సీఎం కావాలనుకుంటున్నానని తాను ముఖ్యమంత్రిని అయితే మొదటి అభివృద్ధి ఆ తర్వాత వైసీపీ నేతల తాట తీయడం.. ఈ రెండు పనులు చేస్తానని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. దేవుడి దయతో ముఖ్యమంత్రిని కావాలనుకుంటున్నానని చెప్పారు.నాకు మీలాంటిభాష రాదు..ఎందుకంటే నాకు సంస్కారం ఉంది కాబట్టే నేను మాట్లాడటం లేదు. కానీ నా సహనానికి కూడా ఓ హద్దు ఉంది. ఇష్టానుసారంగా నాపై విమర్శలు చేస్తే నేను లండన్ లో పెరగలేదు.. మీలాగా మాట్లాడటం నాకు రాదు అనుకుంటున్నారా? మాట్లాడగలను కానీ నాకు సంస్కారం ఉంది అందుకే మాట్లాడటం లేదు. ఇప్పటికైనా బూతులు మాట్లాడటం మానకపోతే మీలాంటివారిని ఎలా అణచాలో నాకు తెలుసు అంటూ పవన్ వైసీపీ నేతలపై మండిపడ్డారు.నేను బాపట్లలో పెరిగా.. ఉప్పు కారం తిని పెరిగా.. మీ ఇష్టమొచ్చినట్లుగా బూతులు మాట్లాడితే చూస్తూ ఊరుకోను. బదులు చెబుతా.. చెప్పు తీసుకుని పళ్లు రాలగొడతా ఒక్కో సన్యాసిని అంటూ పవన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తాను ఎనిమిదేళ్ల కాలంలో 6 సినిమాలు చేశానన్నారు. రూ.100 కోట్లు సంపాదించా. మీలాగా ప్రజల్ని దోచుకోలేదు. కష్టపడి సంపాదించాను. అటువంటినన్ను ప్యాకేజీలు తీసుకునే వ్యక్తిని అని విమర్శించటానికి మీలాగా సంస్కారం లేకుండా పెరగలేదు అంటూ ధ్వజమెత్తారు. నేను సంపాదించిన ప్రతీ రూపాయికి న్యాయంగా ఆదాయపన్ను కట్టాను. మీలాగా ఎగ్గొట్టలేదు. రూ.33 కోట్ల 37 లక్షల ట్యాక్స్ కట్టానని..అదనంగా జీఎస్టీ కూడా కట్టానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.2021?2022లో రూ.55 కోట్లు పార్టీకి ఫండ్ గా ఇచ్చానని.. నేను సిద్ధాంతాలు విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను తప్ప మీలాగా అడ్డగోలుగా.. బూతుల రాజకీయాలు చేయను అంటూ తెలిపారు.

# సంపాదకీయం

బుధవారం 19-10-2022

## కొనసాగుతున్న లింగ వివక్ష

అసమానత అనేది వివక్ష కు అవసరమైనది కాదు లేదా సరిపోదు. స్కాండి నేవియాలోని దేశాలు చాలా వివక్ష లేకుండా అధిక-ఆదాయ అసమానతను కలిగి ఉన్నాయి. దీనికి విరుద్ధంగా, తూర్పు యూరప్‌లోని కొన్ని దేశాలు పురుషులు, స్త్రీల మధ్య సంపాదన అంత రాన్ని నమోదు చేయ లేదు, అయితే గుర్తించ దగిన లింగ వివక్ష ఉంది, దీని ఫలితంగా స్త్రీలు పురు షులతో సమానంగా వేతనాలు పొందుతున్నారు, మాజీ సామర్థ్యాల పరంగా మెరుగైన దానం చేసిన ప్పటికీ. లేబర్ మార్కెట్‌లో వివక్ష అనేది సాధారణంగా ఒకే విధమైన సామర్థ్యాలు కలిగిన వ్యక్తులు భిన్నంగా వ్యవహరించే పరిస్థితిగా నిర్వచించబడుతుంది. ప్రస్తుతచట్టాలు, దేశం సాధారణంగా ఆమోదయోగ్యమైన విలువ వ్యవస్థ లేదా సమాజంలో పనితీరు ఆమోద యోగ్యమైన నిబంధనల ప్రకారం అన్యాయమైన పరిశీలనల కారణంగా ఇది అసమానతలో భాగం. లేబర్ మార్కెట్, ఫ్యాక్టర్ మార్కెట్, ఇన్‌స్టిట్యూ షన్స్‌లో వివక్ష చూపకపోవడం అంటే ఎండోమెంట్‌లు లేదా సామర్థ్యాలను సృష్టించడం అంటే, ప్రతి వృత్తిలో అన్ని సామాజిక-మత సమూహాలకు సమాన ప్రాతినిధ్యం లేదా అందరికీ సమాన సంపాదన అని అర్థం కాదు. సామాజిక పక్ష పాతాలు లేదా వ్యక్తుల సామాజిక-మతపరమైన గుర్తింపుల కారణంగా, సామర్థ్యాలకు అనుగుణంగా వేతనాలు లేదా ప్రయోజ నాలను యాక్సెస్ చేయడం లేదా పొందడం లేదని ఇది సూచిస్తుంది.లాటిన్ అమెరికా, యూరప్, యుఎస్ ఏ లలో లెక్కల నమూనాను ఉపయోగించడం అనేది ఎండోమెంట్‌లలో తేడాలు సామా జిక గుర్తింపులకు ఆపాదించబడిన కారణంగా వివక్షత అధ్యయనాలు ఒక విశేష, హాని కలిగించే సమూహాన్ని భాగాలుగా విభజించా యి. దురదృష్టవశాత్తూ, సామాజిక-ఆర్థిక పరిస్థితులలో తేడాలు, విడదీయబడిన సమాచారం అందుబాటులో లేనందున ఇవి భారతదేశానికి వర్తించవు. పర్యవసానంగా, జనాభా గణన, జాతీయ నమూనా సర్వే, ఇతర ప్రభుత్వ నివేదికల నుండి బాగా స్థిర పడిన ద్వితీయ డేటా ఆధారంగా, ఆక్స్‌ఫామ్ ఇండియా పరిశోధనా బృందం పోకడలు, వివక్ష నమూ నాను ప్రదర్శించడానికి చేపట్టిన పని సవాలుగా ఉంది. పరిధి, కవరేజీని పరిమితం చేస్తూ, మోడల్‌ను సము చితంగా సవరించాలని, వివక్షను అసమానత లేదా అసమానతలో భాగంగా నిర్వచించాలని నిర్ణయించింది, ఇది ప్రస్తుత మున్న నైతిక, నైతిక, చట్టపరమైన వ్యవస్థ ప్రకా రం ఆమోదయోగ్యం కాదని భావించిన లింగం, కులాలు, మతంలోని వ్యత్యా సాలకు ఆపాదించవచ్చు, మనదేశంలో. 2004-05 సాధారణ ఎన్ ఎస్ ఎస్ ఓ ఉపాధి సర్వే, 2019-20 పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నుండి డేటాను ఉపయోగిం చి పోల్చదగిన సమాచారాన్ని రూపొందించడానికి రెండు పాయింట్ల వద్ద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పరిస్థితిని నివేదికలు వేర్వేరుగా విశ్లేషి స్తాయి. వివిధ కులాలు, గిరిజన, మతపరమైన గుర్తింపులు, లింగం అంతటా ఉపాధి, వేతనాలు, క్రెడిట్, ఆరోగ్య సౌకర్యాలలో ఉన్న అంతరాలను వివరిస్తూ, గుర్తింపు-ఆధారిత వివక్ష పరిధిని సంగ్రహించడానికి ఈ అధ్యయనం ప్రయత్నిస్తుంది. లేబర్ మార్కెట్ విశ్లేషణ వివిధ రకాల ఉద్యోగాలను కవర్ చేస్తుంది.వ్యక్తుల గుర్తింపులు తరచుగా పని చేయడానికి, న్యాయంగా సంపాదించడానికి, ఆస్తులు,సామర్థ్యాలను సంపాదించడానికి , మెరుగైన జీవితాలను గడపడానికి వ్యక్తుల సామర్థ్యాన్ని పరిమితం చేస్తాయి. సంక్షోభ సమయాల్లో ఇది మరింత సవాలుగా మారుతుంది. సాధారణ పరిస్థితులలో, మహమ్మారి సమయంలో వివిధ అట్టడుగు సామాజిక సమూహాలలో వేతనాలు, కార్మి కుల సంపాదన చెల్లింపులో వివక్షను అధ్యయనం పరిశీలిస్తుంది. ఇది ముఖ్యమైనది ఎందుకంటే, ఎండోమెంట్స్ , ఉద్యోగ స్వ భావం, సంక్షేమం, ప్రభుత్వ సంస్థల ద్వారా కార్మికుల రక్షణ, అంతర్ సమాజ సంబంధాలు, సామాజిక పక్షపాతాలు మొదలైనవి వివిధ సామాజిక-మత సమూహాలకు చెందిన వ్యక్తుల శ్రేయస్సును నిర్ణయించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. భారతదేశ వివక్ష నివేదిక 2022 నుండి వెలువడిన మొత్తం ముగింపు ఏమిటంటే, భారతదేశంలో గత దశాబ్దన్నర కాలంగా కార్మిక మార్కె ట్లో వివక్ష తగ్గుముఖం పట్టినప్పటికీ, ఇది అధిక లింగ అసమానతతో వర్ణించబడింది, తద్వారా స్త్రీ సంభావ్యత ఎక్కువగా ఉంటుంది. మంచి ఉద్యోగాలలో ఉద్యోగం చేయడం వలన ఆమె ఎండోమెంట్‌లపై ఎటువంటి ప్రభావం ఉండదు. సర ళంగా చెప్పాలంటే, మహిళల వర్కర్ కాని వర్కర్ స్థితి ఆమె విద్యార్హతలపై ఆధారపడి ఉండదు. ఇది దేశంలో లింగ వివక్ష దాదా పు పూర్తి స్థాయిలో ఉందనే మోడల్ నుండి భయంకరమైన ఫలితం వెలువడటానికి దారితీస్తుంది. పురుషుల సంపాదన స్త్రీల కంటే 20,60 శాతం ఎక్కువగా ఉండటంతో సాధారణ కార్మికులకు సంపాదన అంతరం తక్కువగా ఉంది. స్వయం ఉపాధి పొందే వారి విషయం లో, స్త్రీల కంటే పురుషులు 4 నుండి 5 రెట్లు సంపాదిస్తూ ఉండటంతో, అసమానత చాలా ఎక్కువగా ఉంది. కుల ఆధారిత వివక్ష చాలా ముఖ్యమైనదిగా ఉద్భవించింది, అయితే మతం ఆధారిత వివక్ష తక్కువగా ఉంది, ఎందుకంటే ముస్లింలు తక్కువ-విలువైన కుటుంబ-ఆధారిత వృత్తులలో మునిగిపోతారు, అందులో వారు తక్కువ పోటీని ఎదుర్కొంటారు. అలాగే, వారు రిపేర్/మెయింటెనెన్స్, వడ్రంగి, నిర్మాణం మొదలైనవాటిలో కుటుంబం మరియు పీర్ గ్రూప్ ద్వారా పొందిన కొన్ని వృత్తిపరమైన నైపుణ్యాలను కలిగి ఉంటారు. ఇవి అధికారిక నమూనాలో సంగ్రహించబడనందున, ఉపాధి, సంపాదన అంతరాలు వారి ఎండోమెంట్‌లలోని లోటుల పరంగా వివరించబడతాయి. లింగ ఆధారిత వివక్ష అన్ని వర్గాల ఉద్యోగాలలో, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చాలా ఎక్కువగా ఉన్నట్లు కనుగొన బడింది. గృహ బాధ్యతలు లేదా సంఘంలోని సామాజిక స్థితి కారణంగా అధిక అర్హత కలిగిన స్త్రీల పెద్ద భాగం లేబర్ మార్కెట్‌లో చేరడం కోరలేదు లేదా కుల శ్రేణిలో. పితృస్వామ్యమే ఎక్కువ మంది స్త్రీలు, అదే లేదా అంతకంటే ఎక్కువ అర్హతలు కలిగి ఉన్నవారిని ఉపాధి మార్కెట్ వెలుపల కూర్చోబెట్టింది, ఇది కాలక్రమేణా ఎటువంటి అభివృద్ధిని చూపలేదు. మహమ్మారి మొదటి త్రైమాసికంలో లేబర్ మార్కెట్‌పై జాతీయ లాక్‌డౌన్ కారణంగా పట్టణ ప్రాంతాల్లో ప్రభావం తీవ్రంగా ఉందని, ఇది నేరుగా పట్టణ వ్యాపారాన్ని ప్రభావితం చేస్తుందని అధ్యయనం వెల్లడించింది. అయితే గ్రామీణ ప్రాంతాల్లోని ముస్లిం ల శాతం పరంగా నిరుద్యోగంలో తీవ్ర పెరుగుదల గమనించబడింది. పట్టణ ప్రాంతాల విషయంలో నిరుద్యోగం పెరుగుదల అన్ని సామాజిక-మత సమూహాలకు ఆందోళన కలిగిస్తుంది, అయితే వర్గాలలో తేడాలు అంతంత మాత్రమే.

## టీడీపీలో యాక్టివ్ అవుతున్న తెలుగు తమ్ముళ్లు

రాజమండ్రి, అక్టోబరు 18, తెలుగుదేశం పార్టీలో యువ తరంగం మరింత యాక్టివ్ అవుతోంది. వచ్చే ఎన్నికల్లో ఏపీకి వైసీపీ గ్రహణం నుంచి విముక్తి కలిగించేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి ఆ పార్టీలోని డైనమిక్ యువ నేతలు మరింత ఉత్సాహంగా ప్రోత్సాహం అందించేందుకు ముందుకొస్తున్నారు. ఆ క్రమంలోనే ఏపీ టీడీపీ రాజకీయాల్లో తాజాగా అత్యంత అరుదైన ఘటన జరిగింది. అమరావతినే ఏపీకి ఏకైక రాజధానిగా ఉంచాలని ఆ ప్రాంత రైతులు చేస్తున్న అమరావతి టూ అరసవిల్లి పాదయాత్రకు మద్దతుగా పాల్గొనేందుకు వంగవీటి రాధా, పరిటాల శ్రీరామ్ రాజమండ్రి వచ్చారు. వంగవీటి రాధా- పరిటాల శ్రీరామ్ రాజమండ్రిలో ఓ రహస్య ప్రాంతంలో భేటీ అవడం ఆసక్తికరంగా మారింది. ఈ భేటీకి సంబంధించిన విజువల్స్ ను పరిటాల శ్రీరామ్ తన ట్విట్టర్ పేజీలో పోస్టు చేశారు. రాధా, శ్రీరామ్ తో పాటు తెలుగుదేశం పార్టీలో ఒకప్పుడు క్రియాశీల నేత, లోక్ సభ స్పీకర్ దివంగత జీఎంసీ బాలయోగి కుమారుడు హరీశ్ కూడా భేటీ అయ్యారు. ఈ ముగ్గురు యువనేతల అపూర్వ కలయికపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. అందులోనూ ఇరు ప్రాధాన్యతా కుటుంబాల వారసులు రాధా- శ్రీరామ్ తొలిసారిగా భేటీ అవడం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.వంగవీటి రాధాకృష్ణ, పరిటాల శ్రీరామ్ ఇద్దరూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఎంతో ప్రాధాన్యం ఉన్న కుటుంబాల నుంచి వచ్చినవారే. వంగవీటి రాధాకృష్ణ కుటుంబానికి కోస్తాంధ్రలోను మరీ ముఖ్యంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో అంతకు మించి విజయవాడలో బలమైన రాజకీయ నేపథ్యం ఉంది. అలాగే.. పరిటా శ్రీరామ్ కుటుంబానికి అనంతపురం జిల్లా రాజకీయాల్లో ఎంతో ప్రాధాన్యం ఉంది. తాడిత పీడిత, పేద ప్రజలకు అండగా నిలిచిన చరిత్ర ఉన్న కుటుంబాలకు వారసులు రాధా- శ్రీరామ్. పేదలకు అండగా ఉన్న క్రమంలోనే వంగవీటి రంగా, పరిటాల రవి అసువులు బాసారు. ఈ రెండు కుటుంబాలకు పెద్ద సంఖ్యలో అభిమానులు ఉన్నారు. ఇప్పుడు వీరిద్దరూ రాజమండ్రిలో భేటి అవడం, వారితో మరో యువనేత గంటి హరీశ్ కూడా జత కలవడం చర్చనీయాంశంగా మారింది. వీరి అపూర్వ సమావేశం రాజకీయంగా సంచలనంగా మారింది. ఈ ముగ్గురూ కూడా మూడు వేర్వేరు బలమైన సామాజికవర్గాలకు చెందినవారే కావడం గమనార్హం. వంగవీటి రాధాపై రెక్కీ ఘటన సందర్భంగా పరిటాల శ్రీరామ్ తీవ్రంగా స్పందించారు. వంగవీటి రాధా తెలుగుదేశం కుటుంబ సభ్యుడని, రాధాను టచ్ చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆ సందర్భంగా శ్రీరామ్ హెచ్చరించారు. వంగవీటి కుటుంబం అంటే మామూలు కుటుంబం అనుకుంటున్నారా? అని శ్రీరామ్ ఘాటుగా ప్రశ్నించారు. అప్పటికి ఈ యువనేతలిద్దరూ ప్రత్యక్షంగా కలుసుకున్నది లేదు. ఇరువురూ టీడీపీలో డైనమిక్ లీడర్లే. అలాంటి యువ నేతలు ఇప్పుడు తొలిసారిగా రాజమండ్రిలో సమావేశమై ఏ విషయాలు చర్చించారనే దానిపై అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.వంగవీటి రాధా- పరిటాల శ్రీరామ్ తెలుగుదేశం పార్టీలో కీలక నేతలుగా వ్యవహరిస్తున్నారు. ఆ అక్కసుతోనే అధికార వైసీపీ వీరిరువురినీ ఇబ్బందులు పెట్టేందుకు యత్నాలు చేస్తోంది. ఆ క్రమంలోనే వంగవీటి రాధా హత్యకు రెక్కీ జరిగింది. రాధాపై రెక్కీ నిర్వహించడంపై అనేక అనుమానాలు కూడా వ్యక్తం అయ్యాయి. రాధాను నిర్మూలించాలనే కుట్ర ఈ రెక్కీ వెనుక ఉన్నట్లు తర్వాత బయటపడింది.వంగవీటి రాధా- పరిటాల శ్రీరామ్ భేటీపై సోషల్ మీడియాలో పలువురు విశేషంగా స్పందిస్తున్నారు. ఇద్దరు పులి బిడ్డలు కలిశారంటే చరిత్ర తిరగరాసినట్లే అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. పరిటాల రవి, వంగవీటి రంగా ఇద్దరూ సింహాలని, ఆ సింహాల కొడుకులు రాధా, శ్రీరామ్ తొలిసారి భేటీ అవడాన్ని స్వాగతిస్తూ శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. వంగవీటి రాధా- పరిటాల శ్రీరామ్ సుమారు రెండున్నర నుంచి మూడు గంటల పాటు భేటీ అయినట్లు తెలుస్తోంది.వచ్చే ఎన్నికల్లో యువతకు 40 శాతం టికెట్లు కేటాయిస్తానని టీడీపీ చీఫ్ చంద్రబాబు కొద్ది రోజుల క్రితం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు వంగవీటి రాధా- పరిటాల శ్రీరామ్- గంటి హరీశ్ భేటీ అవడం కూడా టీడీపీలో యువతలో మరింత చైతన్యం తీసుకొచ్చే వ్యూహాల గురించి వీరు చర్చించి ఉండొచ్చనే ఊహాగానాలు వ్యక్తం అవుతున్నాయి. అలాగే వీరి మధ్య ఏవో కీలకమైన అంశాల మీదే ఇంత సుదీర్ఘంగా చర్చ జరిగి ఉండొచ్చాని భావిస్తున్నారు. మొత్తానికి రాధా- శ్రీరామ్ తొలిసారిగా భేటీ అవడమే ఆశ్చర్యకరమైతే.. వారితో బాలయోగి కుమారుడు హరీశ్ జత కలవడం అపురూపమైన, అరుదైన ఘటనగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. రాజకీయంగా వీరి కలయిక సంచలనం సృష్టిస్తోంది. ఈ ముగ్గురు యువనేతల కలయిక ప్రత్యర్థి పార్టీల నేతలు ముఖ్యంగా పెచ్చుమీరిన నియంతృత్వ వైఖరితో ఉన్న వైసీపీ నేతల్లో కలవరం సృష్టించే అవకాశం ఉందని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు.

## నెల్లూరు స్వపక్షంలో విపక్షం

నెల్లూరు, అక్టోబరు 18, వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డితో టీడీపీ సత్సంబంధాలు కొనసాగిస్తోంది. తాజాగా టీడీపీ నేతలంతా కలసి ఆయన నివాసానికి వెళ్లి మరీ పరామర్శించారు. మాగుంట శ్రీనివాసులరెడ్డి సోదరుడు సుధాకర్ రెడ్డి ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయనకు నివాళి అర్పించేందుకు మాగుంట నివాసానికి చేరుకున్న టీడీపీ నేతలు, ఆయన్ను పరామర్శించారు. వైసీపీ నేతలు కూడా ఇంత ఆప్యాయంగా ఆయన నివాసానికి రాలేదు. ఆమధ్య సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కూడా పరామర్శకు వచ్చారు. తాజాగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్ కుమార్.. అందరూ కలసి మాగుంట నివాసానికి వెళ్లి పరామర్శించి వచ్చారు.ఇటీవల మాగుంట శ్రీనివాసులరెడ్డి వైసీపీ అధిష్టానం తీరుతో కాస్త అసంతృప్తిగా ఉన్నారని తెలుస్తోంది. ఆ మధ్య ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో మాగుంట ఇల్లు, ఆఫీస్‌లపై కూడా సోదాలు జరిగాయి. ఈ క్రమంలో వైసీపీ నుంచి ఎవరూ సానుకూలంగా మాట్లాడలేదు. అటు మాగుంట కూడా వచ్చేసారి ఎన్నికల్లో తన తరపున తన కొడుకు పోటీ చేస్తారని ప్రకటించారు. దానిపై కూడా వైసీపీ నుంచి స్పందన లేదు.మాగుంట కుటుంబానికి ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో మంచి పలుకుబడి ఉంది. నెల్లూరు, ఒంగోలు నుంచి కూడా వారు ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం మాగుంట శ్రీనివాసులరెడ్డి ఒంగోలు నుంచి ఎంపీగా ఉన్నారు. అక్కడ స్థానిక ఎమ్మెల్యే, మాజీమంత్రి బాలినేనితో మాగుంటకు మరీ అంత సఖ్యత లేదనే ప్రచారం కూడా ఉంది. ఈ దశలో మాగుంట అసలు వైసీపీలో కొనసాగుతారా.. ? లేక టీడీపీవైపు చూస్తారా.. ? అనేది తేలాల్సి ఉంది.మాగుంట ఫ్యామిలీ ప్రధానంగా వ్యాపారాలపై డిపెండ్ అయి ఉంది. గతంలో కాంగ్రెస్, ఆ తర్వాత టీడీపీ, ఇప్పుడు వైసీపీ.. అన్నిపార్టీలు కవర్ చేశారు. స్థానిక రాజకీయాలని మాగుంట ఫ్యామిలీ పెద్దగా పట్టించుకోదు. విమర్శలు, ప్రతివిమర్శలకు కూడా వారు పూర్తిగా దూరం. వ్యాపారాలపై ఆధారపడ్డారు కాబట్టి, వారికి అధికారంలో ఉన్నవారు, ప్రతిపక్షంలో ఉన్నవారు కూడా ముఖ్యమే. అలా ఆయన టీడీపీకి కూడా సమదూరం పాటిస్తున్నారు.ప్రస్తుతం టీడీపీ నేతలు మూకుమ్మడిగా కలసి మాగుంట ఇంటికి వెళ్లడం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. మాగుంట శ్రీనివాసులరెడ్డి అందర్నీ సాదరంగా ఆహ్వానించారు. ప్రస్తుతానికి ఇది పరామర్శ మాత్రమేనంటున్నారు రెండు పార్టీలకు చెందిన నేతలు. అంతకు మించి ప్రత్యేకంగా ఇతర అంశాలేవీ వారి మధ్య చర్చకు రాలేదని చెబుతున్నారు.నెల్లూరు రాజకీయాలను అంచనా వేయడం కష్టం. నెల్లూరులో స్వపక్షంలోనే విపక్షంలా చాలామంది కొట్లాడుకుంటున్నారు. జిల్లాలోని అన్ని స్థానాల్లో వైసీపీ గెలిచినా కూడా చాలా చోట్ల వైసీపీ ఎమ్మెల్యేల మధ్యే సఖ్యత లేదని చెబుతుంటారు. ఈ క్రమంలో ఇప్పుడు మాగుంట శ్రీనివాసులరెడ్డితో టీడీపీ నేతల భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. దీనిపై ఎవరూ పెద్దగా స్పందించకపోయినా, దీని పర్యవసానాలు ఎలా ఉంటాయోననే ఆసక్తి మాత్రం ప్రజల్లో ఉంది.

## కొత్త బంధాలు కలుస్తాయా...

### పవన్ కు బాసటగా పార్టీలు

విజయవాడ, అక్టోబరు 18, వన్ కల్యాణ్ విశాఖ పర్యటనకు వెళ్లారనే కానీ హోటల్ గది నుంచి బయటకు రాలేకపోయారు. ఓ దశలో ఆయనను అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జరిగింది. కానీ పోలీసులు అక్కడి వరకూ వెళ్లలేదు. అయితే ఎంత త్వరగా ఆయనను విశాఖ నుంచి పంపించేద్దామా అని ఆలోచన మాత్రం చేస్తున్నారు. ఎప్పుడైనా ఆయనను విశాఖ నుంచి పంపించేయవచ్చు. అయితే ఆయన విశాఖ పర్యటన ఫెయిలయిందని అనుకోవడానికి మాత్రం అవకాశం లేకుండా రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. అన్నీ సాఫీగా సాగి ఉంటే పవన్ ఇతర చోట్ల తీసుకున్నట్లే జనవాణిలో ప్రజల నుంచి అర్జీలు తీసుకుని ప్రభుత్వంపై కొన్ని విమర్శలు చేసి వెళ్లేవారు. కానీ ఇప్పుడు రాజకీయంగా ఎంతో ముందడుగు పడింది. అధికార పార్టీకి వ్యతిరేకంగా అందరూ ఏకమయ్యే ఓ వాతావరణాన్ని ఏర్పాటు చేసింది. పవన్ కల్యాణ్ విశాఖ పర్యటన పూర్తి స్థాయిలో జనసేన కార్యక్రమం. పవన్ విశాఖలో అడుగు పెట్టక ముందే విశాఖ ఎయిర్‌పోర్టులో జరిగిన ఘటనపై బీజేపీ ఆయనకు మద్దతుగా నిలుస్తూ వస్తోంది. జనసైనికులు దాడి చేశారని పోలీసులు కూడా చెప్పలేదని ఆ పార్టీ నేత విష్ణువర్ధన్ రెడ్డి ముందుగానే స్పందించారు. అసలు శాంతిభద్రతలు లేవని ప్రభుత్వం చెప్పదల్చుకుందా అని పవన్‌కు మద్దతుగా నిలిచారు . ఆదివారం రోజున ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు కూడా విజయవాడలో పదాధికారుల సమావేశంలో బిజీగా ఉన్నప్పటికీ పవన్ కల్యాణ్‌కు ఫోన్ చేసి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం తీరుపై కలిసి పోరాడదామని హామీ ఇచ్చారు. తర్వాత టీడీపీ అధినేత చంద్రబాబు కూడా ఫోన్ చేశారు. ప్రభుత్వ వైఖరిపై తీవ్రంగా మండిపడ్డారు. ఇరువురూ పలు అంశాలపై చర్చించారు. వేర్వేరుగా చర్చలు జరిపినా పవన్‌కు అటు బీజేపీ.. ఇటు టీడీపీ రెండూ అండగా నిలిచాయి. ఏపీలో ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. కొంత కాలంగా విపక్షాల ఐక్యతపై చర్చ జరుగుతోంది. 2014లో ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఏర్పడుతుందన్న అభిప్రాయం వినిపించడం ప్రారంభమయింది. అయితే ఆ దిశగా ఇప్పటి వరకూ ఎలాంటి ముందడుగులు పడలేదు. బీజేపీ సంగతి పక్కన పెడితే.. ఓట్లు చీలనివ్వబోమంటూ పవన్ కల్యాణ్ అదేపనిగా ప్రకటనలు చేసినప్పుడు.. ఆయన టీడీపీతో పొత్తుకు రెడీ అయ్యారన్న ప్రచారం జరిగింది. కానీ తర్వాత రెండు వైపులా సైలెంట్ అయిపోయారు. అయితే ఇప్పుడు నేరుగా పవన్ కల్యాణ్‌తో చంద్రబాబు మాట్లాడటంతో పొత్తుల అంశం తెరపైకి వచ్చింది. ఇప్పుడు వారేమీ మాట్లాడుకోకపోయి ఉండవచ్చు కానీ.. రాజకీయంగా కలసి పని చేస్తే వచ్చే లాభాలపై వారిద్దరూ స్పష్టమైన అవగాహన ఉంటుంది కాబట్టి ముందు ముందు ఈ మాటలు మరింత బలమైన రాజకీయ బంధాన్ని ఏర్పాటు చేసుకోవడనికి ఉపయోగపడతాయన్న అంచనాలు వినిపిస్తున్నాయి. పవన్ కల్యాణ్ విశాఖ వచ్చి.. తన జనవాణి కార్యక్రమం నిర్వహించుకుని.. నియోజకవర్గ సమీక్షలు చేసుకుని వెళ్లిపోయి ఉంటే ఎలాంటి రాజకీయం జరిగేది కాదు. ఎవరి రాజకీయం వారు చేసుకునేవారు. కానీ ప్రభుత్వం, పోలీసులు పవన్ పర్యటనను అడ్డుకోవడం విపక్షాల మధ్య మాటలు కలవడానికి కారణం అయింది. దీనికి పరోక్షంగా వైఎస్ఆర్‌సీపీనే కారణం. విపక్షాలు కలిసి పోటీ చేస్తే.. అధికార పార్టీకి ఖచ్చితంగా ఇబ్బందే. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కన్సాలిడేట్ అయితే ఎంత పెద్ద ముప్పు ఏర్పడుతుందో రాజకీయాల్లో ఉన్న వారికి సులువుగా తెలుసు. అందుకే పవన్ కల్యాణ్‌ను ఒంటరిగా పోటీ చేయాలని వైఎస్ఆర్‌సీపీ నేతలు రెచ్చగొడుతూ ఉంటారు. ఇప్పుడు వైఎస్ఆర్‌సీపీ ఓటమే లక్ష్యంగా ప్రకటించుకున్న పవన్ కల్యాణ్‌కు.. చంద్రబాబు ఫోన్ చేశారు. అంటే రాజకీయంగా కదలిక వచ్చినట్లే. బీజేపీ కూడా ఇటీవలి కాలంలో తెలుగుదేశం పార్టీ విషయంలో ఎలాంటి విమర్శలు చేయడం లేదు. పూర్తిగా వైఎస్ఆర్‌సీపీనే టార్గెట్ చేసుకుంటోంది. బీజేపీ హైకమాండ్ కూడా.. తెలంగాణ రాజకీయాల్లోనూ టీడీపీ సహకారం తీసుకోవాలనుకుంటున్నారు.

## నగరిలో రోజాకు ఇంటి పోరు



తిరుపతి, అక్టోబరు 18, వైసీపీలో అంతర్గత విభేదాలు లేని నియోజకవర్గం లేదంటే అతిశయోక్తి కాదనిపిస్తుంది.. ఆ పార్టీ నేతల్లో ఉన్న వైషమ్యాలు చూస్తుంటే. తాజాగా నగరి నియోజవర్గంలో పార్టీలో వర్గ విభేదాలు మరోసారి భగ్గు మన్నాయి. నగరి ఎమ్మెల్యే, మంత్రి రోజాకు వ్యతిరేకంగా పార్టీలో జరుగుతున్న గ్రూపు రాజకీయాలపై రోజా ఈ సారి బహిరంగంగానే తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.ఆమెకు ఆహ్వానం లేకుండా, కనీసం సమాచారం ఇవ్వకుండా నియోజకవర్గ పరిధిలోని కొప్పేడులో రైతు భరోసా కేంద్రానికి భూమి పూజ జరిగింది. ఈ విషయంపై రోజా ఫైర్ అయ్యారు. పార్టీ ప్రతిష్ఠను మసకబార్చే విధంగా.. ప్రత్యర్థుల దృష్టిలో పార్టీనీ, తననూ చులకన చేసే విధంగా వ్యవహరిస్తున్న వారి పట్ల పార్టీ సీరియస్ గా దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొప్పేడులో రైతు భరోసా కేంద్రానికి భూమి పూజ కార్యక్రమాన్ని శ్రీశైలం బోర్డు చైర్మన్ రెడ్డి వారి చక్రపాణి రెడ్డి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈడిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ శాంతి హాజరయ్యారు. తనకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తాను ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గంలో కొందరు తన వ్యతిరేకులు పార్టీ ముసుగులో ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహిండం మంత్రిగా ఉన్న తనను బలహీన పరిచే కుట్రేనని రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాజకీయాలు చేయడం కష్టమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె ఒక ఆడియో విడుదల చేశారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల విపక్షాలైన తెలుగుదేశం, జనసేనలకు పార్టీ చులకన అవుతుందని అన్నారు.పార్టీ పెద్దలు ఇప్పటికైనా ఇటువంటి కుట్రపూరిత చర్యలకు పాల్పడుతున్న వారి పట్ల దృష్టి సారించి వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటువంటి వారికి ప్రోత్సాహం లభించడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

## నిందితులు.. పోలీసులు కుమ్మక్కు

కడప, అక్టోబరు 18, మాజీ మంత్రి, మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్యకు గురై మూడున్నరేళ్లు అవుతోంది. వైఎస్ వివేకా సామాన్యుడు కాదు.. ఆషామాషీ వ్యక్తి అసలే కాదు.. ఒక దివంగత సీఎంకు తమ్ముడు.. ప్రస్తుత ముఖ్యమంత్రికి స్వయానా సొంత బాబాయ్. అయినప్పటికీ వివేకా హత్య కేసు కొలిక్కి రాకపోవడం గమనార్హం. అయితే.. వివేకా హత్య కేసు విచారణ ముందుక సాగకపోవడానికి ముఖ్య కారణాన్ని సుప్రీంకోర్టులో సీబీఐ దాఖలు చేసిన ఒక పిటిషన్ ద్వారా స్పష్టం చేసింది. వివేకా హత్య కేసులో నిందితులు,స్థానిక పోలీసులు కుమ్మక్కయ్యారని, అందువల్లే విచారణ సాఫీగా సాగడం లేదని సీబీఐ సంచలన ఆరోపణలు చేసింది.వివేకా హత్య కేసులో కీలక నిందితుడిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డికి మంజూరు చేసిన బెయిల్ ను రద్దు చేయాలని సుప్రీంకోర్టును సీబీఐ కోరింది. ఈ మేరకు సీబీఐ దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఎర్ర గంగిరెడ్డి బయట ఉంటే ఈ కేసులో సాక్షులకు ప్రాణ భయం ఉంటుందని సీబీఐ పేర్కొనడం గమనార్హం. వివేకా హత్య కేసులో సాక్షులను రక్షించుకోవాలంటే గంగిరెడ్డి బెయిల్ ను రద్దు చేయాల్సిందే అని సుప్రీంకోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తులు జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సుందరేశ్ లతో కూడిన సుప్రీం ధర్మాసనం.. గంగిరెడ్డికి నోటీసులు జారీ చేసింది.సీబీఐ అభియోగాలపై నాలుగు వారాల్లోగా సమాధానం చెప్పాలని గంగిరెడ్డిని ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 14కు వాయిదా వేసింది. కాగా.. నిందితులు- స్థానిక పోలీసులు కుమ్మక్కయ్యారని, వారు మూకుమ్మడిగా విచారణ ముందుకు సాగకుండా అడ్డుకున్నారని ఈ కేసు విచారణ సందర్భంగా సీబీఐ న్యాయవాది ఆరోపించారు.వివేకానందరెడ్డి హత్య కేసులో అసలు దోషులెవరో తెలియకపోవడంపై ఆయన కుమార్తె సునీతారెడ్డి తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఆ క్రమంలోనే వివేకా హత్య కేసు విచారణను ఏపీ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు సీబీఐ కూడా స్థానికంగా నిందితులు, పోలీసులు కుమ్మక్కయ్యారంటూ తీవ్ర అభియోగం మోపడం గమనార్హం

## ఏపీలోని లోకసత్తా పోటీ

విజయవాడ, అక్టోబరు 18, లోక్‌సత్తా పేరుతో సంస్థను స్థాపించి..దాన్ని రాజకీయ పార్టీగా మార్చి.. మొదటికే మోసం తెచ్చుకుని ? ఉన్న పేరంతా పోగొట్టుకున్న జయప్రకాష్ నారాయణ అలియాస్ జేపీకి .. పార్లమెంట్ సభ్యుడిని కావాలనే కోరిక మళ్లీ చిగురించింది. ఈ సారి ఆయన ఏపీపై దృష్టి పెట్టారు. వైఎస్ రెండో సారి గెలవడంలో పీఆర్పీతో పాటు ఈ జేపీ పార్టీ లోక్ సత్తా కూడా ఎంతో సాయం చేసింది. అది ప్రీ ప్లాన్డా లేకపోతే.. జేపీ రాజకీయ ఆశలు కోసం ఇలా చేశారా అన్నది పక్కన పెడితే ఆ తర్వాత.. అభ్యుదయం చెప్పే తన పార్టీ నేతలనే ఆయన కంట్రోల్ చేయలేకపోయారు. చివరికి విసుగొచ్చి .. లోక్‌సత్తాను రాజకీయ పార్టీగా క్యాన్సిల్ చేసేశారు. పాత సంస్థలాగా మార్చారు. కానీ ఇప్పుడు ఆ సంస్థ తరపున ఏపీలో చిన్న చిన్న సమావేశాలు పెట్టి.. ఏపీ నుంచి పోటీ చేయాల్సిన అవసరం ఉందని .. తమ వారితో అనిపిస్తున్నారు. మీడియాలో చెప్పిస్తున్నారు. లోక్‌సత్తాను మళ్లీ పార్టీగా రివైవ్ చేసి .. ఎన్నికల్లో పోటీచేసే ఉద్దేశం ఏమైనా ఉందేమో కానీ జేపీ తీరుపై మాత్రం మరోసారి విమర్శలు రావడం ఖాయంగా కనిపిస్తోంది. ఇటీవలి కాలంలో ప్రభుత్వాలను పొగడటానికి ప్రాధాన్యం ఇచ్చిన ఆయన.. ఇప్పుడు? రాజధాని విషయంలో సపోర్ట్ గా మాట్లాడుతున్నారు. ఇంత కాలం ఇవ్వని సపోర్ట్ ఎందుకిస్తున్నారో ఆయనకే తెలియాలి. అయితే గతంలోలా ఓట్లను చీల్చేందుకు? రంగలోకి దిగితే మాత్రం ఈ మేధావి రాజకీయానికి అంతకంటే పతనం మరొకటి ఉండదు.

# విద్యుత్ మీటర్ల భారం 3 వేల కోట్లపైనే

రాజమండ్రి, అక్టోబరు 18,విద్యుత్ రంగ ప్రైవేటీకరణే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం(ఆర్‌డిఎస్‌ఎస్)ను అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశలో వేగంగా అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులందరికీ ప్రీ పెయిడ్ మీటర్లను ఏర్పాటు చేయడానికి విద్యుత్ సంస్థలు చేస్తున్న కసరత్తు కొలిక్కి వచ్చింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను వివిధ డిస్కామ్‌లు సిద్ధం చేశాయి. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఇపిడిసిఎల్) ప్రతిపాదనలను విద్యుత్ నియంత్రణ మండలి( ఇఆర్‌సి)కి ఇప్పటికే అందచేసింది. తన పరిధిలోని 5 సర్కిళ్లలో మీటర్లు అమర్చేందుకు రూ.947.15 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ఆ సంస్థ పేర్కొంది. రూ.1,657.66 కోట్లతో ఎపి దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్‌పిడిసిఎల్), రూ.1,507.62 కోట్లతో ఎపి మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిసిపిడిసిఎల్) ప్రతిపాదనలు సిద్ధం చేశాయి. త్వరలోనే ఈ రెండు సంస్థలు ఇఆర్‌సికి సమర్పించనున్నాయి. ఈ సంస్థల నుండి ప్రతిపాదనలు అందిన వెంటనే ఇఆర్‌సి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలను ఆదుకోవడానికి బదులుగా అదనపు రుణంకు అనుమతిచ్చే పేర కేంద్ర ప్రభుత్వం ఆర్‌డిఎస్‌ఎస్‌ను ప్రతిపాదించిన విషయం తెలిసిందే.విద్యుత్ పంపిణీ సంస్థల పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో ఫ్రాంఛైజీలు ఏర్పాటు చేసుకోవచ్చునని కేంద్ర ప్రభుత్వం ఆర్‌డిఎస్‌ఎస్‌లో పొందుపరిచింది. దీంతో ప్రభుత్వ పంపిణీ సంస్థలకు సమాంతరంగా కార్పొరేట్ పంపిణీ సంస్థలు కూడా ఏర్పాటు కానున్నాయి. ఆ సంస్థలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు, ఆదాయాన్ని గ్యారంటీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రీపెయిడ్ మీటర్లను తెరపైకి తీసుకొచ్చింది. ఈ మీటర్లు వస్తే ఫోన్, టివిలకు ముందుగానే రీఛార్జ్ ఎలా చేసుకున్నామో అలానే విద్యుత్‌కు కూడా రీఛార్జ్ చేసుకోవాలి. నెట్‌వర్క్ నిరంతరాయంగా అందించే పేరుతో వివిధ ప్యాకేజ్‌లను టెలికాం, టెలివిజన్ కంపెనీలు తీసుకొచ్చాయి. విద్యుత్ రంగంలో కూడా వివిధ రకాల ప్యాకేజ్‌లు రంగంలోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.మీటర్ల ఏర్పాటుకు అయ్యే భారం ప్రజలపైనే పడనుంది. వీటి ఏర్పాటుకు రూ.4,112 కోట్లు ఖర్చవుతుందని మూడు పంపిణీ సంస్థలు అంచనా వేశాయి. రాష్ట్రంలో 1.92 కోట్ల మంది విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. వీరిలో సుమారు 18.5 లక్షల మంది వ్యవసాయ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. మిగిలిన వినియోగదారులందరికీ మీటర్లను బిగించాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులో కేవలం 15 శాతమే కేంద్రం గ్రాంటు రూపంలో ఇస్తుంది. సకాలంలో బిగిస్తే అదనంగా 7.5 శాతం వరకూ మొత్తం ఇస్తామని పేర్కొంది. దీనిని కలుపుకున్నా కేంద్రం ఇచ్చేది 22.5 శాతం మాత్రమే! అంటే మీటర్లకు అయ్యే రూ.4,112 కోట్లలో కేవలం రూ.850 కోట్ల వరకు మాత్రమే కేంద్రం ఇస్తుంది. మిగిలిన రూ.3,260 కోట్లు రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చు చేయాలి. దీంతో ఈ భారం ఏదో రూపంలో వినియోగదారులపైనే పడనుంది. ఆర్‌డిఎస్‌ఎస్‌లో అమలు చేస్తున్న పనులను 2026 మార్చి 31లోపు పూర్తి చేస్తేనే గ్రాంట్లు వర్తిస్తాయని కేంద్రం షరతు విధించింది. ఆ తేదీ దాటిన మరుక్షణం వర్తించవని నిబంధన విధించింది. అదేవిధంగా మీటరుకు గ్రాంటు రావాలంటే బిగించిన తరువాత వినియోగదారుడు కనీసం ఒక్కసారైన రీఛార్జ్ చేయాలనే నిబంధన విధించింది. ఐదేళ్ల క్రితం టివిలకు కూడా సెటాప్ బాక్స్ బిగించాలనే పేరుతో ఒక్కో బాక్స్‌కు ప్రజల నుంచి సుమారు రూ.2,500 వసూలు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కూడా అదే విధానాన్ని అమలు చేసే అవకాశం ఉంది.వినియోగదారులు బిల్లులు చెల్లించకపోవడం వల్లే విద్యుత్ సంస్థలకు నష్టాలు వస్తున్నాయనే ప్రచారాన్ని ప్రభుత్వం చేస్తోంది. వాస్తవంగా వినియోగదారులంతా బిల్లులను సకాలంలో చెల్లిస్తున్నారు. కేవలం 1 శాతం మంది మాత్రమే గడువు తీరిన తరువాత అదీ అపరాధ రుసుంతో చెల్లిస్తున్నారు. నిజానికి ప్రభుత్వం నుంచి డిస్కమ్‌లకు రావాల్సిన బకాయిలు రాకపోవడంతోనే నష్టాల బాటపడుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల బిల్లులు, సబ్సిడీ రూపంలో రావాల్సిన బకాయిలను ప్రభుత్వం చెల్లించడం లేదు. వాస్తవం. రాష్ట్రంలో 12,918 గ్రామ పంచాయతీల నుంచి రూ.3,643 కోట్లు విద్యుత్ సంస్థలకు రావాల్సి ఉంది. జలవనరులశాఖ, ఇతర ప్రభుత్వ కార్యాలయాల నుంచి కూడా వేల కోట్లలో బకాయిలు పేరుకుపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.36 వేలకోట్ల బకాయిలు విద్యుత్ పంపిణీ సంస్థలకు రావాల్సి ఉంది.ఈ మీటర్లు వల్ల వినియోగదారులకు విద్యుత్ బిల్లుల్లో కచ్చితత్వం ఉంటుందని, ఎలాంటి లోపాలు ఉండవని ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. మీటర్ల ఏర్పాటుపై కేంద్ర విద్యుత్ శాఖ, బ్రిటన్‌కు చెందిన ఫారిన్ కామన్ వెల్త్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫీస్ సంయుక్తంగా రాష్ట్ర డిస్కమ్‌ల అధికారులకు స్మార్ట్ మీటర్లపై అవగాహన సదస్సు జరిగింది. దీని వివరాలను మంత్రి పెద్దిరెడ్డి, విజయానంద్ ఆదివారం వివరించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 25 కోట్ల స్మార్ట్ మీటర్లను అమర్చాలని నిర్ణయించిందని తెలిపారు.

## చినబాబు..అక్కడే వెతుక్కుంటున్నారా...

గుంటూరు, అక్టోబరు 18, ఎక్కడ పోయిందో అక్కడే వెతుక్కోవాలి.. రాజకీయాల్లో కూడా అంతే. ఎక్కడ ఓడిపోయామో అక్కడే మళ్లీ గెలవాలి. రాజకీయ నేతకు ఎవరికైనా అదే కోరిక. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కూడా అదే పంథాలో నడుస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని ఆయన ఒక ఓటీటీ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పేశారు. తాను తిరిగి మంగళగిరి నుంచి పోటీ చేస్తానని, ఈసారి తనను ప్రజలు ఆదరిస్తారన్న నమ్మకం తనకు ఉందని ఆయన చెప్పారు. ఆయన ఈసారి గెలుస్తానన్న పూర్తి విశ్వాసంతో ఉన్నారు.మంగళగిరిలో టీడీపీకి పెద్ద ట్రాక్ రికార్డ్ లేదు. 1985లో తొలి, చివరి సారి టీడీపీ మంగళగిరిలో గెలిచింది. అయితే ట్రాక్ రికార్డును చెరిపేసేందుకు నారా లోకేష్ 2019 ఎన్నికల్లో ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. దాదాపు ఐదు వేల ఓట్ల తేడాతో వైసీపీ అభ్యర్థి ఆళ్ల రామకృష్ణారెడ్డిపై ఓటమి పాలయ్యారు. రాజధాని ప్రాంతం కావడంతో తమకు అనుకూలంగా ఉంటుందని నారా లోకేష్ అక్కడ పోటీ చేశారు. అయినా ప్రజలు ఆదరించలేదు. ఇందుకు నారా లోకేష్ తొలినాళ్లలో కొంత ఇబ్బంది పడ్డారు. మరోసారి ఇక్కడ పోటీ చేయాలా? లేదా? అన్న ఆలోచనలో కూడా పడ్డారంటారు.ఆయన 2024 ఎన్నికల్లో పోటీ చేస్తారని వివిధ నియోజకవర్గాల పేర్లు కూడా ప్రచారం లోకి వచ్చాయి. టీడీపీకి పట్టున్న నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని కూడా అన్నారు. దీనికి తోడు లోకేష్ పోటీ చేస్తానంటే తాము తప్పుకుంటామని అనేక మంది టీడీపీ నేతలు కూడా ప్రకటించారు. అయితే వాటన్నింటినీ పక్కన పెడుతూ నారా లోకేష్ తిరిగి మంగళగిరిలో పోటీ చేయాలనే నిర్ణయించుకున్నారు. గత కొన్నాళ్లుగా అక్కడ పార్టీని బలోపేతం చేసే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం క్యాడర్ ను మాత్రమే కాకుండా ప్రజలతో సత్సంబంధాలు మెయిన్ టెయిన్ చేసేందుకు తరచూ పర్యటిస్తున్నారు. అన్న క్యాంటిన్, ఉచిత వైద్య పరీక్షల శిబిరాలు వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఆయన కూడా ఈసారి మంగళగిరి నుంచి గెలవగలనన్న ధీమాతో ఉన్నారు. కొందరు నాయకులు వెళ్లిపోయినంత మాత్రాన ప్రజలు తన వెంటే ఉంటారన్న విశ్వాసంతో ఉన్నారు. రాజధానిని ఇక్కడి నుంచి తరలించే అంశం వైసీపీకి నష?టం చేకూరుస్తుందని, తనకు అనుకూలంగా మారుతుందని లోకేష్ విశ్వసిస్తున్నారు. ట్రాక్ రికార్డు చెరిపేయడానికే లోకేష్ నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. మంగళగిరిలో గెలిచి తనపై ప్రత్యర్థి పార్టీలు చేస్తున్న విమర్శలకు చెక్ పెట్టాలన్నది ఆయన ఉద్దేశ్యంగా కనిపిస్తుంది. మరి రిజల్ట్ ఎలా వస్తుందో తెలియదు కాని ఆయనైతే పోటీ చేయడానికే రెడీ అయ్యారు. అందుకు తగిన శ్రమపడుతున్నారు. చివరకు ఏమవుతుందో చూడాలి మరి.

## సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

అవనిగడ్డ,ఈ నెల 20 వ తేదీన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అవనిగడ్డ పర్యటనను పురస్కరించుకొని జిల్లా అధికారులతో మంత్రి జోగి రమేష్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి అవనిగడ్డ పర్యటన, తదనంతరం పాల్గొనే భారీ బహిరంగ సభ సభాస్థలిని, జరుగుతున్న ఏర్పాట్లను మరియు రూట్ మ్యాప్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం కార్యాచరణ ప్రణాళిక గురించి వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు అందజేసారు.ఈ సమావేశంలో సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ,ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా, ఎస్పీ పీ జాషువా గార్లతో సహా వివిధ శాఖ జిల్లా ఉన్నతాధికారులు, సిబ్బంది మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కమనీయం అప్పన్న కల్యాణం సింహాచలం

సింహాచలం వరాహ లక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవ మూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానం లో విశ్వక్సేనారాధన, పుణ్యాహ వచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు కంకణధారణ నూతన యజ్ఞోపవీత సమర్పణ,జీలకర్ర, బెల్లం,మాంగళ్య ధారణ,తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## కిడ్నాప్ కలకలం

ధర్మపురి జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో ఓ యువకుడి కిడ్నాప్ వ్యవహారం కలకలం రేపుతుంది. ధర్మపురి చెందిన సంగి నరేష్ అనే యువకుడు పూజ ముగించుకుని వస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసి నక్కలపేట ఇందిరమ్మ కాలనిలోని ఓ గదిలో బంధించారు. వెంటనే మూడు లక్షలు కావాలని ఇనుప రాడ్లతో కొట్టినట్లు, కత్తులతో చంపుతామని బెదిరించినట్లు బాధితుడు తెలిపాడు. డబ్బులు రేపు సమకూరుస్తానని తనను వదిలేయాలని నరేష్ ఎంత ప్రదేయ పడిన కిడ్నాపర్లు పట్టించుకోకుండా 10 గంటల పాటు చిత్ర హింసలకు గురిచేశారని నరేష్ తెలిపాడు.

## చేపల మృత్యువాత

అనకాపల్లి అనకాపల్లి జిల్లా పరవా డకు చెందిన పెద్ద చెరువులో మరోసారి చేపలు మృత్యువాత పడిన సంఘటన చోటు చేసుకుంది. ఫార్మా పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థ రసాయన జలా లు చెరువులో కలవడం తో భారీ ఎత్తు న చేపలు మృత్యువాత పడ్డాయి. లక్షలాది రూపాయల మత్స్య సంపద నాశనమయింది.భారీగా నష్టం వాటి ల్లిందని రైతులు లబోదిబో మంటున్నారు.ఫార్మా యాజమాన్యాల నిర్లక్ష్యం కారణంగానే తర చూ ఇలా చేపలు మృత్యువాత పడుతున్నాయని రైతు లు వాపోతున్నారు. దీనిపై ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా చర్య లు చేపట్టడం లేదని ఆరోపిస్తు న్నారు. దీనికి తోడు చెరువు కింద పంట పండించే రైతు లు కూడా తీవ్రంగా నష్టపోతున్నామని గగ్గోలు పెడుతు న్నారు. పంట నష్టంతో పాటు పశు సంపద కూడా నాశనం అవుతుందని ఆందోళన చెందుతున్నారు.వ్యర్థ రసాయనాలను నియంత్రించాల్సిన రాంకీ ఫార్మాసిటీ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి కారణంగా ఇలాంటి పరి ణామా లు చోటుచేసు కుంటున్నాయని ఆరోపి స్తు న్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫార్మా వ్యర్థాలను కట్టడి చేస్తారో వేచి చూడాలి.

## వికేంద్రీకరణ వద్దంటారా...

నెల్లూరు, అక్టోబరు 18, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. నెల్లూరు జిల్లాలో ఆయన మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ చేస్తున్న విన్యాసాలు చూస్తుంటే పొలిటికల్ జోకర్‌గా మారారని అనిపిస్తోందని విమర్శించారు. చంద్రబాబుతో చేరడంతో పవన్ కళ్యాణ్‌కు కూడా మతిమరుపు వ్యాధి వచ్చినట్లుందన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా రెండు స్థానాల్లో పోటీ చేసి ఓడిపోయారని.. పవన్ ప్యాకేజీల పవన్‌గా మారిపోయారని మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. గతంలో జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నపుడు ఆయన్ను విశాఖలోని ఎయిర్ పోర్ట్ రన్ వేపైనే నిర్బంధించారని.. కానీ రాష్ట్రంలో రాజ్యాంగం అమలులో ఉంది కాబట్టి పవన్ విశాఖలో స్వేచ్ఛగా తిరిగారని మంత్రి కాకాని వ్యాఖ్యానించారు.టీడీపీ అధినేత చంద్రబాబును మరోసారి సీఎం చేయడమే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని మంత్రి కాకాని ఆరోపించారు. చంద్రబాబుకు ప్రజల్లో బలం లేదని.. ఆయన కుమారుడు లోకేష్‌కు సత్తా లేకపోవడంతో దత్తపుత్రుడు పవన్‌పై ఎక్కువగా ఆధారపడుతున్నారని తెలిపారు. వ్యవసాయం గురించి అవగాహన లేని పవన్ పది పంటలను గుర్తించగలరా అని చురకలుఅంటించారు. పవన్‌కు టీడీపీ నేతలు వత్తాసు పలుకుతున్నారని.. 2014లో చంద్రబాబుతో పవన్ కలిసి.. మళ్లీ విభేదించారని.. ఇప్పుడు మళ్లీ బాబుకు మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. విశాఖ రాజధాని వద్దని, వికేంద్రీకరణ వద్దని పవన్ కళ్యాణ్ ప్రకటన చేయగలరా అంటూ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి సవాల్ విసిరారు. రాజకీయాల్లో పరిణితి లేకుండా పవన్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

## దీపావళి బాణసంచా విక్రయదారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**కడప డివిజనల్ రెవెన్యూ అధికారి పి.ధర్మచంద్రారెడ్డి**

కడప, దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా షాపుల నిర్వాహకులు నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా చర్యలు చేపట్టాలని కడప డివిజనల్ రెవెన్యూ అధికారి పి.ధర్మచంద్రారెడ్డి సంబందిత అధికారులకు సూచించారు. మంగళవారం కడప ఆర్డీవో కార్యాలయంలోని తన ఛాంబర్లో.. దీపావళి పండుగ సందర్భంగా.. బాణసంచా విక్రయ స్టాళ్లు నిర్వహణ అనుమతుల మంజూరు, నిబంధనల పాటింపు.. తదితర అంశాలపై సమన్వయ శాఖల అధికారులు, విక్రయదారుల సంఘ సభ్యులతో ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే షాపులకు అగ్ని ప్రమాద నివారణ చర్యలు తప్పనిసరిగా చూడాలన్నారు. పెద్ద మొత్తంలో దీపావళి దుకాణాలు ఏర్పాటు చేసే చోట షాపు షాపు కి మధ్య నుంచి ఫైర్ వాహనం వెళ్లేలా దూరం పాటించాలన్నారు. సింగిల్ విండో విధానం ద్వారా షాపుకు అనుమతి ఇవ్వాలన్నారు. ఇందుకోసం సమన్వయ శాఖల అధికారులు అక్టోబర్ 20వ తేదీలోపు అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలన్నారు. షాపుల నిర్వహణ, అమ్మకపు పన్ను వసూళ్లు, జీఎస్టి, తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులు ప్రభుత్వంచే జారీ చేసిన మార్గదర్శకాలు అమలులో ఖచ్చితత్వం పాటించాలని స్పష్టం చేశారు. నియమాలను పాటించని వారి విషయంలో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించడం జరిగిందన్నారు. ఫైర్ సేఫ్టీ విషయానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పరిమిత సంఖ్యలో స్టాళ్లకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. ఎక్కువ మొత్తంలో మందుగుండు సామగ్రి నిలవ ఉంచే గోదాముల సముదాయాలు వద్ద ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం కలుగకుండా జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి ఆయా ప్రాంతాల్లో భద్రత విషయంలో నివేదిక అందచేయాలన్నారు. ఇండ్ల మధ్యలో మందుగుండు సామగ్రి నిల్వ లేకుండా చూడాలన్నారు. షాపుకి షాపుకి మధ్య నిర్ణీత దూరం పాటించాలన్నారు. స్టాళ్ల పరిసరాల్లో.. ఫైర్ బకెట్స్, ఇసుక, మంటలను అదుపు చేసే పరికరాలు, నీరు వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో "నో స్మోకింగ్ జోన్" ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ సమావేశంలో.. తహసీల్దార్ శివరామిరెడ్డి, అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసర్ బస్వి రెడ్డి, వాణిజ్య శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్, జిఎస్టీఓ మాధవరెడ్డి, ఏవో ప్రతాప్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు కోసం నిరసన

నర్సీపట్నం అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 20వ వార్డు లింగాపురం గ్రామస్తులు తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని వినూత్నంగా నిరసన తెలియజేశారు. వరాహ నదిలో దిగి అర్ధనగ్న ప్రదర్శనతోటి లింగాపురం గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామ ప్రజలు కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డు నందు ఏకైక ఎస్టీ గ్రామం లింగాపురం మన్నారు. వర్షం వస్తే వేము ఎలా వెళ్లాలో కూడా తెలియని పరిస్థితి ఏర్పడిందని మండిపడుతున్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టు ౧ గేట్ల ద్వారా నీటి విడుదల



అమరావతి : శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి కొనసాగుతోంది.అధికారులు ప్రాజెక్ట్ 9 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.స్పిల్ వే ద్వారా 2.25 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.జూరాల , సుంకేశుల, హంద్రీ నుంచి శ్రీశైలానికి 3.45 లక్షల క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు 884.60 అడుగల వరకు నీరు ఉంది.పూర్తి నీటి నిల్వ 215.80 టీఎంసీలకు గాను 213.40 టీఎంసీల నీరు నిల్వ ఉందని తెలిపారు. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేసిన 65,961 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు.

## గోదావరిలోకి మహారాష్ట్ర మద్యం ఫ్యాక్టరీ వ్యర్థాలు

**జీవనది గోదావరి గరళాన్ని మింగుతోంది**

బాసర .మహారాష్ట్ర మద్యం ఫ్యాక్టరీ వ్యర్థాలు నిర్మల్ జిల్లా బాసర దగ్గర గోదావరిలో కలుస్తున్నాయి...దీంతో పూర్తిగా గోదావరి జలాలు కలుషితమవుతున్నాయి. మహారాష్ట్ర లోని ధర్మబాద్ సమీపంలోని మద్యం తయారీ ఫ్యాక్టరీ వ్యర్థాలను వదులుతున్నారు, గోదావరి నది కలుషితం కావడంతో బాసర పరిసర గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోదావరి పరివాహక పట్టణాల నుంచి వెలువడుతున్న వ్యర్థాలు, మలినాలు గోదావరిలోకలుస్తున్నాయి...నదీ పరివాహక ప్రాంతంలో పరిశ్రమలు,పట్టణాలు, గ్రామాల నుంచి వస్తున్న వ్యర్థాలు,మలినాలు పూర్తిస్థాయిలో శుద్ధి చేయకపోవడంతో గోదావరి నది తన పవిత్రతను కోల్పోతోంది.ఇప్పటికే ఈ నదీ జలాలలో స్నానం చేసేవారితో పాటు, తాగునీటికి ఉపయోగించడం వల్ల వివిధ రకాల వ్యాధులు, రోగాలు వస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. పరిశ్రమల నుంచి వస్తున్న వ్యర్థాలను నదిలో పూర్తిస్థాయిలో శుద్ధి చేయకుండాకలుపుతుండటంతో ఆరోగ్యపరమైన సమస్యలు వస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు....విషతుల్యంగా మారుతున్న గోదారమ్మకు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు... సుమారు 150 గ్రామాల ప్రజలు ఈ నీటిని తాగుతున్నారు. బాసర నుంచి ఎగువ భాగాన ఉన్న మహారాష్ట్ర ప్రాంతంలోని ధర్మబాద్ తాలుకాలోని బాలాపూర్ శివారులో ఉన్న ఆల్కహాల్ ఫ్యాక్టరీ నుంచి వెలువడే రసాయన వ్యర్థ పదార్థాలు కొన్ని సంవత్సరాలుగా గోదావరిలో కలుస్తున్నాయి.బాసర ట్రిపుల్‌ఐటీలోనే సుమారు 8వేల మందికి తాగునీటికి గోదావరి ఆధారంగా ఉంది.ఇక బాసరకు నిత్యం వచ్చే యాత్రికుల సంఖ్య వేలల్లోనే ఉంటోంది. కొద్దికొద్దిగా కలుషితమవుతున్న గోదావరి క్రమంగా విషతుల్యంగా మారుతోంది..

## బీటీ రోడ్డు కోసం గిరిజనుల అందోళన

రంగారెడ్డి రాష్ట్ర రాజధాని చేరువలో ఉన్న ఓ తండా గిరిజనులు బీటీ రోడ్డుకోసం ఏళ్ల కాలంగా పోరాటం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణం జరిగితే రవాణా సౌకర్యం ఏర్పాటుతో పాటు తండా అభివృద్ధి చెందుతుందని అడవి బిడ్డలు దశబ్దాలుగా ఎదురు చూస్తున్న నేటికీ వారిసమస్య ఎవ్వరు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని మద్దెలకుంట తండా నుంచి రావిచెడ్ గ్రామం వరకు బీటీ రోడ్డు ఏర్పాటుకు రెండేళ్ల క్రితం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రోడ్డు పనుల నిర్మాణంలో భాగంగా నాలుగు నెలల క్రితం కల్వర్టుల నిర్మాణం ప్రారంభించి పూర్తి చేయకుండా నిర్మాణం పనులు ఆపేశారు. కాని నేటికీ బీటీ పనులు ప్రారంభం కాలేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రహదారి దెబ్బతింది. వాహనాల రాకపోకలకు తరచూ అంతరాయం కలుగుతుంది. రోడ్డు బాగాలేక ఇప్పటికే తండాకు చెందిన ఐదుగురు వాహనాలు అదుపు తప్పి కిందపడి గాయాలు అయిన సంఘటనలు చోటుచేసున్నాయి. దీంతో తండా ప్రజలు రోడ్డు నిర్మాణం కోసం మహా పాదయాత్ర చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన పనులు ఎందుకు ప్రారంభం చేయడం లేదని తండా ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే రోడ్డు పనులు ప్రారంభం చేయాలని తండా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పవన్ ను జనం నమ్మరు

నెల్లూరు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. ప్రభుత్వం పై పవన్ చేసిన విమర్శలను అయన ఖండించారు. వైసిపి ప్రభుత్వాన్ని పీకేసేంత సత్తా నీకు లేదని తెలుసుకో పీకె. నువ్వు చంద్రబాబు దత్తపుత్రుడివని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. మీరందరూ కట్టకట్టుకుని వచ్చినా 2024 లో విజయం వైసీపీ దే. 2024 ఎన్నికలలో విజయం సాధించి ప్రతిపక్షమే లేకుండా చేస్తాం. సినిమాలతో పాటు చంద్రబాబు స్క్రిప్ట్ లకు కూడా నటించే నిన్ను జనం నమ్మరు. ముందు నువ్వు పోటీ చేసే సీటు గెలిచేందుకు ప్రయత్నించు. అభిమానులు పవన్ కళ్యాణ్ వెంట తిరగడం మానుకోండి. ఆయన సీఎం అవ్వడం ఓ కలగానే మిగిలిపోతుందని అన్నారు.

## వాళ్లకు న్యాయం మాకో న్యాయమా

రాజమహేంద్రవరం రాజమండ్రి ఆజాద్ చౌక్ వద్ద అమరావతి రైతులకు సంఘీభావంగా స్థానికుడు ఒకరు టెంట్ వేసి మంచినీళ్ల ప్యాకెట్లు ఏర్పాటు చేసారు. రంగ ప్రవేశం చేసిన పోలీసులు మీకు పర్మిషన్ లేదు టెంట్ తియాలని చెప్పారు. నల్ల జండాలు కడితే పర్మిషన్ ఉంది... అమరావతి రైతులకు సంఘీభావంగా మంచినీళ్లు ఇవ్వ డానికి పరిమిషన్ లేదా అంటూ స్థానికుడు మండిపడ్డాడు. పోలీసులకు స్థానికుడికి మధ్య వాగ్వాదం జరిగింది. అమరావతి రైతుల కోసం ఆజాద్ చౌక్ సెంటర్లో వేసిన టెంటును పోలీసులు బలవంతంగా తీయించేసారు.

## అందోళనకరంగా స్టీల్ ప్లాంట్

విశాఖపట్నం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిస్తితి ఆందోళకరంగా మారిందని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఆజా శర్మ తెలిపారు. 3.2 మిలియన్ టన్నుల నుండి 7.3 మిలియన్ టన్నుల సామర్థ్యానికి ఉత్పత్తి పెంచిన యాజమాన్యం.. ఇప్పుడు ఉత్పత్తిని తగ్గించే ప్రయత్నం చేస్తోందని అన్నారు.తద్వారా పరిశ్ర మను నష్టాలు చూపించి కేంద్రం అమ్మాలని చూస్తోందని వివరిం చా రు.విశాఖలోని అల్లూరి సీతారా మరాజు విజ్ఞాన కేంద్రంలో నిర్వహిం చిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టీల్ ప్లాంట్ లో పెర్సనల్, ఫైనాన్స్ డైరక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ. ఆపరేషన్ డైరక్టర్ పోస్ట్ త్వరలో ఖాళీ అవబోతోందనీ, ఎక్జిక్యూ టివ్ పోస్టులు సంవత్సర కాలంగా ఖాళీగా ఉన్నాయనీ వెల్లడించారు. ఇంత గొప్ప ప్లాంటును నడపడానికి అవసరమైన యాజమాన్యం లేద న్నారు.ప్లాంట్ భూములను చవకగా తీసుకోవడం ద్వారా గంగవరం పోర్టును నిర్మించారనీ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నేడు రాష్ట్ర ప్రభుత్వానికున్న 10.39 శాతం వాటా ను కార్పొరేట్ సంస్థకు అమ్మేశారన్నా రు. ఉద్దేశపూర్వకంగానే స్టీల్ ప్లాంట్ ను తక్కువ ధరకు కార్పొరేట్ సంస్థ లకు దారాదత్తం చేసే కుట్ర దీని వెనుక దాగి ఉందనేది అర్ధమవుతోందనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్టీల్ ప్లాంట్ ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని, పూర్తి సామర్థ్యంతో నడపాలని, ఎటువంటి ఆలస్యం లేకుండా సామర్థ్యంగల యాజమాన్య టీంను నియమించాలని డిమాండు చేసారు. మీడియా సమా వేశంలో విశ్రాంత డి ఎం అండ్ హెచ్ ఓ రామారావు, స్టీల్ ప్లాంట్ పరిరక్షణ వేదిక కన్వీనర్ అయోధ్య రామ్ పాల్గొన్నారు.

# బద్వేల్ మున్సిపాలిటీ కార్యాలయానికి సొంత భవనం

బద్వేలు బద్వేలు మున్సిపల్ కార్యాలయానికి ఎట్టకేలకు సొంత భవనం సమకూరింది 2.15 కోట్ల రూపాయలతో ఈ భవనాన్ని నిర్మించారు దీనిని ఈనెల 20వ తేదీ కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా వైకాపా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి ప్రారంభిస్తారు బద్వేలు చెన్నంపల్లె మడకలవారిపల్లే గుంతపల్లే 4 మేజర్ పంచాయతీలతో కలిసి బద్వేల్ పట్టణం ఉండేది ఈ నాలుగు పంచాయతీలను కలిపి బద్వేల్ మున్సిపాలిటీగా చేయడం జరిగింది ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు బద్వేల్ మున్సిపాలిటీ ఏర్పడింది మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి కార్యాలయానికి సొంత భవనం లేదు మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత 3 పాలకవర్గాలు రావడం జరిగింది పట్టణములోని మడగల వారి పల్లె పంచాయతీ కార్యాలయాన్ని అప్పటి నుంచి ఇప్పటివరకు మున్సిపల్ కార్యాలయం గా అధికారులు ఉపయోగించుకున్నారు మున్సిపల్ కార్యాలయానికి సొంత భవనం నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ వెంకట సుబ్బయ్య ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కోరడం జరిగింది వారు చేసిన ప్రయత్నాలు ఫలించి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా భవన నిర్మాణానికి 2 .15 కోట్లు మంజూరు చేశారు స్థానిక ఎన్జీవో కాలనీ రహదారిలో మున్సిపల్ కార్యాలయానికి శంకుస్థాపన గతంలో ఎమ్మెల్యే దివంగత వెంకటసుబ్బయ్య ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి చేశారుఅప్పటి నుంచి ఇప్పటివరకు భవన నిర్మాణ పనులు వేగవంతంగా జరిగాయి2006 లో బద్వేల్ మున్సిపాలిటీ మూడవ గ్రేడు మున్సిపాలిటీగా ప్రభుత్వం ప్రకటించింది గతంలో రెండు పాలకవర్గాలు మున్సిపాలిటీ పాలించాయి ఇప్పుడు వైసిపి పాలకవర్గం పాలన సాగిస్తుంది

**2.15 కోట్ల రూపాయలతో నిర్మించిన మునిసిపల్ కార్యాలయం భవనం**

**ఈనెల 20వ తేదీ ప్రారంభించనున్న కడప ఎంపీ అవినాష్ రెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా వైకాపా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి**

ఈ పాలతో వర్గంలోనే మున్సిపల్ కార్యాలయానికి సొంత భవనం సమకూరడం విశేషం 2019 సెప్టెంబర్ 5వ తేదీ సెకండరీ గ్రేడ్ మున్సిపాలిటీగా బద్వేల్ ను ప్రభుత్వం ప్రకటించింది అయినప్పటికీ కార్యాలయానికి సొంత భవనం సమకూర లేదు ఉన్న మూడు నాలుగు గదుల్లోనే కమిషనర్ సిబ్బంది సర్దుకుపోయేవారు అక్కడి నుండి వారు పాలన సాగించేవారు ఒక్కసారిగా ఐదారు మంది వస్తే తంటాలు తప్పేమి కావు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక బద్వేల్ మున్సిపాలిటీ పరిస్థితి గురించి మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పడం జరిగింది పరిస్థితి అర్థం చేసుకున్న మంత్రి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు ఇప్పుడు కొత్తగా నిర్మించిన భవనంలో విశాలమైన కౌన్సిల్ మందిరం చైర్మన్ కమిషనర్ కు ప్రత్యేకంగా ఛాంబరులు ఏర్పాటు చేశారు మున్సిపాల్టీలో పనిచేస్తున్న ఉ ద్యోగులకు ప్రత్యేకంగా గదులు కేటాయించారు అలాగే కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిసెప్షన్ కౌంటర్ కూడా ఏర్పాటు చేశారు కౌన్సిల్ సమావేశాల నిర్వహణ కోసం కుర్చీలు సెంట్రల్ ఏసి సౌండ్ సిస్టం ఏర్పాటు చేశారు కార్యాలయం ప్రారంభించిన తర్వాత ఆవరణలో గ్రీనరీ పార్కింగ్ ప్రహరీ కూడా ఏర్పాటు చేయబోతున్నారు

## నగర పరిశుభ్రతకు అందరూ సహకరించాలి

**కమిషనర్ జి ఎస్ ఎస్ ప్రవీణ్ చంద్**

కడప మార్నింగ్ విసిట్ లో భాగంగా మాచుపల్లి బస్టాండ్, ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నుండి చెన్నకేశవరెడ్డి సర్కిల్ వద్ద వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.మాచుపల్లి బస్టాండ్ వద్ద చెత్త ఎక్కువగా ఉండడం వలన తక్షణమే సంబంధిత సానిటరీ ఇన్స్పెక్టర్ సానిటరీ సెక్రటరీ అలాగే ఆ ప్రాంతం సంబంధిత చెత్త స్వీకరించి వాహనాలను పిలిపించి అక్కడే శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు అదే విధంగా నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జన సంచార ప్రాంతాలలో చెత్త తీసి వేసి ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జన సంచారం ఉన్న ప్రాంతాలలో చెత్త ఎక్కువగా ఉన్నచోట అపరిశు భ్రంగా ఉంటుందని ప్రజల ఆరోగ్యానికి హానికరమని,ఇకపై ఇటువంటి ప్రాంతాలలో ఎప్పటికప్పుడు చెత్తను తీసేసి బ్లీచింగ్ వేయించే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాల్సిందిగా సానిటేషన్ విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు అనంతరం కమిషనర్ జి ఎస్ ఎస్ ప్రవీణ్ చంద్ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నుండి చెన్నకేశవరెడ్డి స్టాచ్యు వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతను ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు

# చిన్నారి ఆరోగ్యానికి జగనన్న భరోసా...

**ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి**

నంద్యాల నంద్యాల మూలమట్టం సమీపంలో నివాసం ఉంటున్న చిన్నారి పావని కి చికిత్సకయ్యే పూర్తి ఖర్చు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరు చేయడం జరుగుతుందని, సీఎం ఆదేశాల మేరకు తక్షణ సహాయంగా చిన్నారికి జిల్లా కలెక్టరు డా. మనజీర్ జిలాని సామున్ , ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి,వార్డు కౌన్సిలర్ పురందర్ కుమార్ చేతులమీదుగా చిన్నారి పావని కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాలకు చెందిన చిన్నారి పావని గతంలో ప్రమాదవశాత్తు పాఠశాల వద్ద కిందపడి పక్షవాతం రావడంతో అప్పటి నుండి అచేతనంగా ఉన్నది. మెరుగైన చికిత్స కొరకు చిన్నారి తల్లిదండ్రులు వైద్యులను సంప్రదించడం జరిగింది. ఆర్థిక పరిస్థితి బాగోలేక పోవడంతో సాయం కోసం నన్ను సంప్రదించడం జరిగింది.సోమవారం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో నిర్వహించిన రైతు భరోసా కార్యక్రమం అనంతరం... చిన్నారి పరిస్థితిని సీఎం దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చొరవ తీసుకుని, చిన్నారి పావని ఆరోగ్య రక్షణకు భరోసా కల్పిస్తూ..వైద్య ఖర్చులకు తక్షణ సహాయంగా లక్ష రూపాయలు అందించే ఏర్పాటు చేశారు. మెరుగైన వైద్యానికి అయ్యే పూర్తి ఖర్చు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరు చేయనున్నట్లు తెలిపారు. చిన్నారి ఆరోగ్యం పై పూర్తి భరోసా కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకు చిన్నారి పావని కుటుంబ సభ్యుల తరఫున ప్రతేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాసు, మాజీ కౌన్సిలర్ భీమినిపల్లి వెంకటసుబ్బయ్య, వైఎస్ఆర్ సీపీ నాయకులు జనార్దన్ రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, పోలూరు మహేశ్వరరెడ్డి,బుగ్గారెడ్డి,మాజీ కౌన్సిలర్ అనిల్ అమృతరాజ్, జాకీర్ హుస్సేన్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని ఏరియా డెవలప్మెంట్ అథారిటీ లో భూమి లేని పేదల ను గుర్తించండి

**తహసీల్దార్ల ను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు**




కర్నూలు, అక్టోబర్ 18: ఆదోని ఏరియా డెవలప్మెంట్ అథారిటీ కింద ఉన్న 17 మండలాలలో భూమి లేని పేదల ను గుర్తించాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు తహసీల్దార్ల ను ఆదేశించారు మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో భూమి లేని పేదల గుర్తింపు అంశంపై కలెక్టర్ తహసీల్దార్ల తో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు..ఇందు కోసమే ఆదోని ఏరియా డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వ్యవసాయ భూమి లేని వారు ఉండకూడదని ముఖ్యమంత్రి భావిస్తున్నారన్నారు...ఆదోని ఏరియా డెవలప్మెంట్ అథారిటీ కింద ఉన్న 17 మండలాల్లో భూమిలేని నిరుపేదలను గుర్తించి వివరాలను ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందన్నారు.. వివరాలు పక్కాగా ఉండాలని, రెవిన్యూ రికార్డులను పరిశీలించి, వీటిని తయారుచేయాలన్నారు..ఇందులో ఎలాంటి పొరపాట్లు జరక్కూడదని కలెక్టర్ తహశీల్దార్లను హెచ్చరించారు..అలాగే సాగులో ఉన్న భూమి, సాగులో లేని భూమి వివరాలను కూడా సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామాల వారీగా ఈ వివరాలను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారుసమావేశంలో జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, ఆదోని ఏరియా డెవలప్మెంట్ అథారిటీ స్పెషల్ ఆఫీసర్, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ రాజ్యాంగం అమల్లో ఉండాలంటే పట్ట భద్రులు రాం రెడ్డిని గెలిపించాలి...

**టిడిపి మండలాధ్యక్షుడుఆర్ తిరుపాల్ నాయుడు...**

తుగ్గలి....తెలుగుదేశం పార్టీ తుగ్గలి మండల కమిటీ ఆధ్వర్యంలో నల్లగుండ్ల, మారెళ్ళ, ముక్కెళ్ల, బొందిమడుగుల, నునుసురాళ్ల గ్రామాలలో పట్టభద్రులను కలిసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రభుత్వ అధికారులకు వారం లోపలే సిపిఎస్ రద్దు చేస్తామని అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన వైయస్సార్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కనీసము నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా అధికారుల పైన నాయకులు పైన తప్పుడు కేసులు బనాయిస్తూ ప్రజల్ని ఉద్యోగస్తుల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నది అందువలన ప్రజాస్వామ్యం బతికి, అంబేద్కర్ రాజ్యాంగం అమల్లో ఉండాలంటే భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాతన మనోహర్ చౌదరి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు బి. చంద్రశేఖర్ యాదవ్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్. తిరుపాల్ నాయుడు, నాయకులు సుభాష్ చంద్రబోస్, డి రజాక్ నల్లగుండ్ల రవి, మారెళ్ళ వెంకటరాముడు, ముక్కెళ్ల సర్పంచ్ తలారి సుజాత, రామచంద్ర బొందిమడుగుల సర్పంచ్ వై. చౌడప్ప, ప్రతాప్ యాదవ్ నును సూరాళ్ల దేవదాసు, మహేష్ తదితరులు పాల్గొన్నారు..

# ద్విపాత్రాభినయంతో రణవీరుడు సర్ ప్రైజ్




బాలీవుడ్ దర్శకుడు రోహిత్ శెట్టి మాస్ మసాలా యాక్షన్ ఎంటర్ టైనర్లతో పాపులరయ్యాడు. కాప్ డ్రామాలు .. పోలీస్ విశ్వం అంటూ అతడు చేసే సందడి అంతా ఇంతా కాదు. తెలుగు బ్లాక్ బస్టర్ టెంపర్ ని రణ్వీర్ సింగ్ తో 'సింబా'గా రూపొందించి హిట్టు కొట్టాడు.ఆ తర్వాత వీరిద్దరూ 'సర్కస్'తో వస్తున్నారు. ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ ను తాజాగా ఆవిష్కరించారు. ఇందులో రణవీర్ ని రెండు విభిన్నమైన గెటప్పులు వైవిధ్యమైన ఆహార్యంతో చూపించబోతున్నారని పోస్టర్ చెబుతోంది. ఇదే నిజమైతే హీరో రణ్ వీర్ తన కెరీర్ లోనే సింగ్ తొలిసారిగా ద్విపాత్రాభినయం చేస్తున్నారని భావించాలి. ఫస్ట్ లుక్ పోస్టర్ లో రణ్ వీర్ ను రెండు విభిన్న గెటప్ లలో చూపించారు. అయితే స్వల్పంగా మాత్రమే రూపురేఖలను మార్చారు. ఆ ఇద్దరూ కవలలుగా కనిపిస్తారని ఊహించవచ్చు.ఇందులో రణ్ వీర్ తో పాటు హాస్యనటుడు వరుణ్ శర్మ కూడా ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. పూజా హెగ్డే - జాక్వెలిన్ ఫెర్నాండెజ్ గ్లామరస్ నాయికలుగా అలరించనున్నారు. మొత్తంమీద ఫస్ట్ లుక్ ఎంతో ఆకర్షణీయంగా కనిపించింది. ఇందులో కొంత రెట్రో స్టైల్ ఎలివేట్ అయ్యింది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. నిర్మాతలు ఈ సంవత్సరం క్రిస్మస్ విడుదలకు ప్లాన్ చేస్తున్నారు. సంక్రాంతికి మూడు వారాల ముందే విడుదల చేస్తే కలిసొస్తుందని ప్లాన్.రోహిత్ శెట్టి పిక్చర్స్ - టి సిరీస్ బ్యానర్లు సంయుక్తంగా సర్కస్ ని అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాయి. ట్రైలర్ దీపావళి పండుగకు విడుదల చేయాలని భావిస్తున్నారు. ట్రైలర్ తో మరింత హైప్ పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. రణవీర్ నటించిన ఇటీవలి చిత్రాలు వరుసగా ఫ్లాపైన సంగతి తెలిసిందే. కంబ్యాక్ కోసం అతడు తీవ్రంగా శ్రమిస్తున్నాడు.

# ఎర్ర కోక రవికెలో జాన్వీ సింగారం



జూ.అతిలోక సుందరిగా వెలిగిపోతోంది జాన్వీ కపూర్. వరుస సినిమాలతో ప్రయోగాలు చేస్తూ ఆకట్టుకుంటోంది. శ్రీదేవి వారసురాలిగా లెగసీని ముందుకు నడిపిస్తోంది. దాంతో పాటే సామాజిక మాధ్యమాల్లో భారీ ఫాలోయింగ్ ని సంపాదిస్తోంది. బుధవారం నాడు తన తదుపరి చిత్రం మిలి టీజర్ ను జాన్వీ షేర్ చేయగా వైరల్ అయ్యింది. మత్తుకుట్టి జేవియర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మిలి 2019లో విడుదలైన మలయాళ చిత్రం 'హెలెన్'కి అధికారిక రీమేక్.ప్రచారకార్యక్రమాల్లో భాగంగా జాన్వీ వరుస ఫోటోషూట్లు అంతర్జాలంలో సునామీగా మారుతున్నాయి. ఇంతకుముందే జాన్వీ రెడ్ హాట్ శారీలో కనిపించి వేడెక్కించింది. ఎర్ర చీర కాంబినేషన్ ఎర్రటి రవికెలో జాన్వీ టూ హాట్ గా కనిపించింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో వైరల్ గా మారాయి. మరోవైపు తన తదుపరి చిత్రం మిలీ ప్రచారంలో జాన్వీ బిజీబిజీగా గడిపేస్తోంది.మిలీ చిత్రం సర్వైవల్ థ్రిల్లర్ కాన్సెప్ట్ తో తెరకెక్కింది. అందమైన మిలీ బతుకు మనుగడ ప్రయాణం క్లిష్ట పరిస్థితుల్లో ఎలా సాగింది? అన్నది పెద్ద తెరపై చూడాలి. ఆమె అనుకోని సన్నివేశంలో చిక్కుకుపోయి కోల్డ్ ఫ్రీజర్ నుండి కూడా తప్పించుకుంటుంది. ఇలాంటి ఎన్నో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఈ సినిమాలో చూడొచ్చు. టీజర్ లో జాన్వీ కపూర్ ఎలక్ట్రికల్ టేప్ ను కత్తిరించి దానితో చుట్టుకొని వణుకుతూ కనిపించింది. విపరీతమైన చలిని తట్టుకోలేక జాన్వీ భయంతో జ్వర లక్షణాలతో బాధపడడం కూడా టీజర్ లో చూపించారు. చలిని ఎలాగైనా ఎదుర్కోవటానికి ఆమె తన చేతులను రుద్దడం మంచు కొరికిన పాదాలను బిగించడం ప్రతిదీ ఎమోషన్ ని రగిలిస్తుంది.టీజర్ లో జాన్వీ ఫ్రీజర్ లో నుండి బయటికి వెళ్లేందుకు వివిధ మార్గాల్లో ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుంది. మంచులో బిగుసుకుపోయిన చేతులతో తలుపులను తీయడానికి ప్రయత్నించడం అలాగే ఎవరైనా గమనించడానికి కొంత శబ్దం చేయడానికి తలుపులపై స్టీల్ ప్లేట్ ను కొట్టడం చూడవచ్చు. టీజర్ చివరలో జాన్వీ టేప్ లో చుట్టిన లోహపు కడ్డీని పట్టుకుని తలుపు తీయడానికి ప్రయత్నిస్తుంది.చాలా మంది అభిమానులు అలాగే పరిశ్రమకు చెందిన స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు జాన్వీ పోస్ట్ కి స్పందిస్తూ ఈ లింక్ ని విపరీతంగా షేర్ చేసారు. జాన్వీ మామ సంజయ్ కపూర్ హార్ట్ ఈమోజీని షేర్ చేసి చప్పట్లు కొడుతూ టీజర్ అద్భుతంగా ఉందని ప్రశంసించాడు.చాలా మంది అభిమానులు జాన్వీ నటనపై ప్రేమ కురిపించి మద్దతుగా నిలిచారు. ఒక యూజర్ టీజర్ చూసిన తర్వాత ఇది మంచి సినిమా అవుతుందని అంచనా వేశారు. మరొక వినియోగదారు టీజర్ ఆసక్తికరంగా ఉందని మద్దతునిచ్చాడు. మిలి నవంబర్ 4 న విడుదల కానుంది. కుమార్తె జాన్వీ తో కలిసి తండ్రి బోనీ కపూర్ ఒక నిర్మాణంలో కలిసి పనిచేయడం ఇదే మొదటిసారి. జాన్వీతో కలిసి మనోజ్ పహ్వా - సన్నీ కౌశల్ ఈ సర్వైవల్ థ్రిల్లర్ లో నటించారు.

# 'కాంతార' కాసుల వర్షం కురిపిస్తుందా?




తెలుగులో గంతంలో అమిళ డబ్బింగ్ సినిమాలు సందడి చేసేవి. కానీ ఇప్పుడు కన్నడ సినిమా రీసౌండ్ ఇవ్వడం మొదలు పెట్టింది. 'కేజీఎఫ్' సిరీస్ సినిమాలకు తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టడంతో తెలుగులో అంతా పరిచయం లేని హీరోల సినిమాలు కూడా మన బాక్సాఫీస్ వద్ద రాణించాలని పోటీపడుతున్నాయి. 'కేజీఎఫ్' వేసిన బాటలో 'కేజీఎఫ్ 2' వంటి ట్రెమండస్ హిట్ తరువాత కన్నడ ఇండస్ట్రీ దేశ వ్యాప్తంగా జోరు చూపించడం మొదలు పెట్టింది. రక్షిత్ శెట్టి 'చార్లీ 777 కిచ్చా సుదీప్ 'విక్రాంత్ రోణ' వంటి సినిమాలు కన్నడ ఇండస్ట్రీ పేరు దేశ వ్యాప్తంగా మారు మోగేలా చేశాయి.అయితే తాజాగా విడుదలైన 'కాంతార' ఇప్పుడు కన్నడ ఇండస్ట్రీ దేశ వ్యాప్తంగా మారుమోగేలా చేస్తోంది. పక్కా కన్నడ నేటివిటీతో దర్శకుడు హీరో రిషబ్ శెట్టి నటించి రూపొందించిన ఈ మూవీ కన్నడ నాట సంచలనం సృష్టిస్తోంది. ప్రస్తుతం ఈ మూవీని తెలుగులోనూ రిలీజ్ చేశారు. కన్నడ సంప్రదాయాలకి అద్దంపడుతూ రూపొందిన ఈ మూవీ తెలుగులోనూ ప్రేక్షకుల్ని ఆకర్షించడం ఖాయం అని చెబుతున్నారు.'కేజీఎఫ్' మేకర్స్ హోంబలే ఫిలింస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ మూవీని ఇప్పటికే హీరో ప్రభాస్ రెండు సార్లు చూశారట. అదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించడంతో ఈ మూవీపై తెలుగు ప్రేక్షకుల దృష్టిపడింది. అయితే కన్నడ నేటి విటీ నేపథ్యంలో రూపొందిన సినిమా కావడంతో త్వరగా మన వాళ్లని ఎట్రాక్ట్ చేయడం కష్టంగానే వున్నా క్రమ క్రమ క్రమంగా ఈ మూవీ మౌత్ టాక్ తో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోవడం ఖాయంగా కనిపిస్తోంది.రొటీన్ సినిమాలకు పూర్తి భిన్నంగా సాగే కొత్త కథ హీరో రిషబ్ శెట్టి అభినయం సరికొత్త నేపథ్యం ఈ సినిమా తెలుగు ప్రేక్షకులని ఎట్రాక్ట్ చేయడానికి ప్రధాన బలంగా నిలవబోతున్నాయి. ముందు ఒక్క కన్నడలో మాత్రమే విడుదలైన ఈ మూవీని పాన్ ఇండియా వైడ్ గా హిందీతో పాటు ఇతర భాషల్లోనూ రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే హిందీలో విడుదలైన ఈ మూవీ అక్కడ మంచి ఓపెనింగ్స్ ని రాబట్టి బ్లాక్ బస్టర్ టాక్ ని సొంతం చేసుకుంది. తెలుగులోనూ అదే స్థాయి టాక్ ని రాబట్టింది.

# బుమ్రా లేకపోవడం లోటే.. ఆ స్థానాన్ని షమీ భర్తీ చేస్తాడు: సచిన్

టీ20 ప్రపంచకప్‌లో బుమ్రా ఆడకపోవడం టీమిండియాకు తీరని లోటని మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ అన్నాడు. వెన్నునొప్పి కారణంగా ఈ మెగా టోర్నీకి బుమ్రా దూరమైన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తావించిన సచిన్.. బుమ్రా లేకపోవడం జట్టుకు పెద్ద లోటేనని, అయితే అతని స్థానాన్ని వెటరన్ పేసర్ మహమ్మద్ షమీ చక్కగా భర్తీ చేయగలడని అభిప్రాయపడ్డాడు.'బుమ్రా లేని లోటును పూడ్చాలంటే బ్యాటర్లను ఎటాక్ చేయడంతోపాటు వికెట్లు తీసే స్ట్రైక్ బౌలర్ అవసరం అవుతాడు. ఆ పాత్రను షమీ సరిగ్గా నెరవేరుస్తాడని అనుకుంటున్నా' అని సచిన్ వెల్లడించాడు. అలాగే టీ20 ప్రపంచకప్‌లో మైదానాన్ని బట్టి ఏ స్పిన్నర్లు ఆడాలో కెప్టెన్ ఎంచుకోవాలని సూచించాడు.



## కోహ్లి లాంటి ఆటగాడిని మళ్లీ చూస్తానో లేదో తెలియదు: పాంటింగ్

టీమిండియా స్టార్ ఆటగాడు, రన్ మిషన్ విరాట్ కోహ్లి తిరిగి తన పూర్వ వైభావన్ని పొందాడు. ఆసియాకప్-2022లో ఆఫ్గానిస్తాన్‌పై అద్భుతమైన సెంచరీ తర్వాత..కోహ్లి జోరుకు బ్రేక్‌లు లేవు. సొంత గడ్డపై ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌లలో అదరగొట్టిన కోహ్లి.. ఇప్పుడు టీ20 ప్రపంచకప్‌లో సత్తా చాటేందుకు సిద్దమవుతున్నాడు.టీ20 ప్రపంచకప్ సన్నాహకాల్లో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో విఫలమైనప్పటికీ.. ఫీల్డింగ్‌లో మాత్రం కోహ్లి దుమ్ము రేపాడు. ఓ సంచలన క్యాచ్, రనౌట్‌తో భారత విజయంలో కింగ్ కీలక పాత్ర పోషించాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190